విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

శాఖల నివేదిక సిద్ధం చేయాలి

కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ముఖ్యమంత్రి నిర్వహించనున్న జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ శాఖల నివేదికలను వెంటనే సిద్ధం చేసి ఈ నెల 15వ తేదీ సోమవారంకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. కాన్ఫరెన్స్‌కు సంబంధించి వివిధ అంశాలపై మార్పులు ఉంటే జిల్లా అధికారుల వాట్సప్ గ్రూప్‌లో పంపించడం జరుగుతుందని అందరూ అప్రమత్తంగా ఉండి గమనించాలని, కీలక పనితీరు సూచికలను అప్లోడ్ చేయడంలో సమస్యలుంటే చెప్పాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ సూచించారు. నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పెట్టిన పిపిటి లో జిల్లాకు సంబంధించిన అంశాలను ఈ సారి పొందుపర చాలని, గత 3 నెలలుగా జిల్లాలో కొత్తగా మొదలుపెట్టిన పనులకు సంబందించిన వివరాలతో కూడిన నోట్స్ ను అందజేయాలన్నారు. శాఖ పరమైన ప్రాధాన్యతా అంశాలు పిపిటి చూసే వారితో సంప్రదించి జిల్లాకు సంబంధించిన వివరాలను రాష్ట్రస్థాయి పిపిటిలో సరిగా పొందుపరిచేలా చూడాలన్నారు. ఆర్టీజిఎస్ లెన్స్ మాస్టర్ డాష్ బోర్డులో చూపుతున్న వివరాలు సరిగా ఉన్నదీ లేనిది ఒకసారి జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో కెఆర్ఆర్‌సిఎస్‌డిసి శ్రీదేవి, డ్వామా, డిఆర్‌డిఏ పిడిలు శివప్రసాద్, హరిహరనాథ్, జడ్పీ సీఈఓ కే. కన్నమనాయుడు, రహదారులు, భవనాల ఈఈ లోకేష్, డీఈఓ సుబ్బారావు, డిఎస్‌ఓ మోహన్‌బాబు, డిఎంహెచ్ఓ డా. యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, జిల్లా ఉద్యాన అధికారి జె. జ్యోతి, అర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ బాలాజీని కలిసిన డీఈఓ సుబ్బారావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ నుందు గురువారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ని నూతన డీఈఓ. యువి. సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఎన్టీఆర్ జిల్లా డీఈఓగా విధులు నిర్వహిస్తున్న యువి. సుబ్బారావు ను ఇటీవల జరిగిన బదిలీల్లో కృష్ణాజిల్లా డీఈఓ గా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది.

అభివృద్ధికి శ్రమిద్దాం ..

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని ఎమ్మెల్యే రాము వెనిగండ్ల అన్నారు. గురువారం స్థానిక నాగరపాడ్డులోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 152 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిడ్కో గృహాల సమస్యను పరిష్కరిస్తున్నమన్నారు. కోట్లాది రూపాయలతో పట్టణంలో పాటు అనేక గ్రామాల్లో రోడ్లు వేసామని, విద్యుత్ సమస్యలు పరిష్కరించామన్నారు. పట్టణ, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాహశీల్దార్ కిరణ్, టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, నాయకులు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, గోకవరపు సునీల్, వాసంతవాడ దుర్గారావు, శ్యామ్‌కుమార్, వార్డులలోని నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం తేమశాతం తనిఖీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం అయ్యంకి గ్రామంలోని కౌలు రైతురాజులపాటీ మోహన కృష్ణకు చెందిన ధాన్యాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖ(మచిలీపట్నం) అధికారులు గురువారం పరిశీలించారు. ఆ రైతు బుధవారం తన ధాన్యం కొనడం లేదని, దళారులు తక్కువ ధరకు అడగటంతో ఆవేదనతో కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడానికి పూనుకున్న సమాచారం తెలుసుకున్న జిల్లా మేనేజర్ టి శివరామప్రసాద్, సాంకేతిక శాఖ అధికారిణి దయానా, జిల్లా సివిల్ సప్లయిస్ బృందం ధాన్యాన్ని పరిశీలించారు. సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సూరపనేని శ్యామల, మండల వ్యవసాయ అధికారి బి సురేష్ బాబు నాయక్, ఆర్ఐ ఏ.విజయదుర్గ, వీఆర్వో (ఇన్చార్జి) ఎం ఖాసిం, వీ.ఏ.ఏ.కోటినాగులు, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు. రహదారిపై ఆరబెట్టినధాన్యాన్ని పరిశీలించిన అధికారులు రైతు సేవా కేంద్రంలో మాయిశ్చర్ మిషన్‌తో తేమశాతాన్ని పరిశీలించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శిపంచకర్లరంగారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కోసూరు శివ నాగేంద్ర, రైతు సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు టి.వి. లక్ష్మణస్వామి, కృష్ణాజిల్లా కౌల సంఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు రైతు తరపున హాజరై అధికారులతో దీనికి సంబంధించిన వివరాలు చర్చించారు.

అవనిగడ్డ ఏపీపీగా కర్రా సుధాకర్

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డకు చెందిన న్యాయవాది కర్రా సుధాకర్ కృష్ణాజిల్లా అవనిగడ్డ 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టుకు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎ.పి.పి)గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులు అందుకున్న సుధాకర్, గురువారం విజయవాడలోని కృష్ణాజిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ విజయలక్ష్మికి జాయినింగ్ రిపోర్టు సమర్పించారు. అవనిగడ్డ 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ఎ.పి.పిగా సుధాకర్ నియమించారు.

జానపద గీతాలాపన నృత్యం ప్రదర్శనల్లో
డా॥ కేకేఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 9, 10 తేదీలలో సిద్ధార్థ ఎడ్యుకేషనల్ అకాడమీ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా ఉయ్యూరు ఏజీ కళాశాలలో నిర్వహించిన పోటీలలో డా॥కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారని స్కూల్ ప్రిన్సిపల్ ఎం.సత్యారామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతిలు తెలిపారు. గురువారం స్థానిక బైపాస్ రోడ్డులోని గౌతమ్ స్కూల్‌లో విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో జానపద గీతాలాపన బృందగాన పోటీలో సుమారు 45 పాఠశాలల పోటీ పడగా అందులో డా॥కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి నగదు బహుమతి గెలుపొందారు. అదే విధంగా జానపద నృత్య గ్రూపు విభాగంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని నగదు బహుమతి సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేసినట్లు తెలిపారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

H.M.O.P No. 44 / 2025

బిట్వీన్:
తాళ్ళూరు@తాళ్ళూరి శివరామకృష్ణ ప్రసాద్ ...పిటీషనరు

మరియు

తాళ్ళూరు@తాళ్ళూరి వాహిని@నర్రా వాహిని ...రెస్పాండెంట్

టు:
తాళ్ళూరు@తాళ్ళూరి వాహిని@నర్రా వాహిని, భర్త. తాళ్ళూరు @ తాళ్ళూరి శివరామకృష్ణ ప్రసాదు, తండ్రి. నర్రా రాజగోపాలరావు, నివాస డోర్.నెం.4-20. దోనపాడు గ్రామం, పెదపారుపూడి(మం), కృష్ణా జిల్లా.

పై నెంబరు ఓ.పి.ని పిటీషనరు రెస్పాండెంటు అయిన తాళ్ళూరు@తాళ్ళూరి వాహిని@నర్రా వాహిని గారిని కాపురంనకు రమ్మని కోరుచూ దాఖలుచేసిన పిటీషనులో రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపిననూ ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.30-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.30-12-2025

ముప్పానేని శ్రీనివాసరావు, పిటీషనరు తరపు అడ్వకేట్,
2/1 కన్నావారితోట, గుంటూరు. సెల్: 9392794223

మోపిదేవి గుడి జూనియర్ అసిస్టెంట్‌కి పదోన్నతి

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న తోట చెన్నకేశవ కి పదోన్నతి లభించింది. ప్రభుత్వం బుధవారం దేవదాయ శాఖలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్‌లకి పదోన్నతి కల్పించింది. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దేవస్థానంలో గత కొన్ని సంవత్సరాల నుండి జూనియర్ అసిస్టెం ట్లుగా నిర్వహిస్తున్న తోట చెన్నకేశవకు గ్రేడ్ 3 ఈవో ప్రమోషన్ లభించింది. కృష్ణా జిల్లాలో గేట్ 3 ఈవోగా త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించను న్నారు. దేవదాయ శాఖలో పనిచేస్తూ ఈవోగా ప్రమోషన్ వచ్చినందుకు ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

డాక్యుమెంట్ పోయినది

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, చిన ఓగిరాల గ్రామ వాస్తవ్యులు **పాలడుగు సాంబశివరావు** అను నేను **తేది: 14-5-1996**న రిజిస్ట్రేషన్ చేసుకొన్నాను. సదరు రిజిష్టర్ **దాక్యుమెంట్ నెం. 925/1996** అను డాక్యుమెంట్‌ను ఉయ్యూరు నుండి ఓగిరాల వచ్చుచుండగా బస్టాండ్ వద్ద నాయొక్క **దస్తావేజు నెం. 925/1996** ఒరిజినల్ లింకు డాక్యుమెంట్‌ను పోగొట్టుకొనియున్నాను. సదరు డాక్యుమెంట్ ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సు వారికి అందజేయగలరు.

పాలడుగు సాంబశివరావు,
తండ్రి పాలడుగు సత్యనారాయణ,
చిన ఓగిరాల గ్రామం. సెల్ : 9676589999.

డీఈఓకు ఎస్టీయూ నేతల అభినందనలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో గురువారం జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన యువి సుబ్బారావుని ఎస్టీయూ కృష్ణాజిల్లా శాఖ నూతన కార్యవర్గ సభ్యులు కలసి వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లాలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తగిన విధంగా సహకరించాలని డిఈఓను ఎస్టియు నాయకులు కోరారు. అందుకు డీఈఓ స్పందిస్తూ నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఏ పనినైనా సకాలంలో పూర్తి చేస్తానని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పదవ తరగతి విద్యార్థులకు చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చేపట్టిన గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ కృష్ణా జిల్లా శాఖ అధ్యక్షులు పి. ఇమ్మానుయేల్, ప్రధాన కార్యదర్శి యు.వి.కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు ఎం.వి.ఎస్. ఎన్.ప్రసాద్, డి.చంద్రశేఖర్, కొమ్ము ప్రసాద్, మచిలీపట్నం అర్బన్, రూరల్, ఘంటసాల, గూడూరు మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీకి వాజ్‌పాయ్ పేరు పెట్టాలి

విశాలాంధ్ర-గుడివాడ : టిడ్కో కాలనీకి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ విగ్రహం, కాలనీకి పేరు పెట్టాలని కోరుతూ బిజెపి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఆర్‌డిఓకు విన్నతి పత్రాన్ని అందజేశారు. గురువారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద బిజెపి అధ్వర్యంలో విగ్రహం, కాలనీకి పేరు పెట్టాలని నినాదలు చేశారు. డా॥ అటల్ బిహారి వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా సుపరిపా లన ఉత్సవాలు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సందర్భంగా గుడివాడలోని నిర్మితమైన టిడ్కో కాలనీకి వాజ్‌పాయ్ పేరు, అయన విగ్రహం ఏర్పాటు అనుమతులు ఇవ్వాలని విన్నతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి పిల్లి మురళి, జిల్లా ఉపాధ్యక్షుడు బద్రి, పట్టణ మాజీ అధ్యక్షులు కావేటి దుర్గాప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు చందు ఆంజనేయులు, నాయకులు గుంజా సతీష్, మాకాన్ని జనార్ధన్, పి.వంశీకృష్ణ, పద్మావతి, పుట్టి వెంకటేశ్వరమ్మ, జయలక్ష్మి, తమ్మిశెట్టి అంకమ్మరాజు, సాయి, స్వాతి, సత, తదితరులు, పాల్గొన్నారు

పాల ఉత్పత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి కృష్ణా మిల్క్ యూనియన్ కృషి

విశాలాంధ్ర-పెడన : పెడన మండల పరిధిలోని కట్లపల్లి సొసైటీలో సంఘ అధ్యక్షులు మాదెం. శ్రీనివాసరావు అధ్యక్షతన వివిధ సంఘాల అధ్యక్షులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు అర్జా.వెంకట్ నగేష్ హాజరయ్యారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రెండో విడత ఆగస్టు నుండి నవంబర్ వరకు గుడ్లవల్లేరు క్లస్టర్ పరిధిలోని 98 సంఘాలకురూ 49,24, 491- బోనస్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల సీతలీకరణ కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపీనాథ్, ఫీడ్ కమిటీ సభ్యులు మోతుకూరి. వెంకటేశ్వరరావు, వివిధ సంఘాల అధ్యక్షులు, అధ్యక్ష రాంద్రులు సూపర్వైజర్స్ మరియు వేతన కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విరివిగా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం బొమ్ములూరులో రూ. 86.6 లక్షల ఖర్చుతో నిర్మించిన సచివాలయం, అంగన్వాడి భవనం, సిసి రోడ్లను, రూ.2.05 కోట్లతో చేపట్టిన విద్యుత్ లైన్ ల మార్పిడి, సీసీ డ్రైన్ల నిర్మాణము తదితర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్ములూరు గ్రామ సర్పంచ్ కాటూరి విజయభాస్కర్, కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొల్లి వెంకట సత్యనారాయణ (నాని), జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే గులాబీ పూలు

విశాలాంధ్ర-గన్నవరం : రోడ్ల వెంబడి చెత్తను వెయ్యారాదని గన్నవరం పంచాయతి కార్యదర్శి చెన్న కేశవరావు పట్టణ ప్రజలను సూచించారు. గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన లో ద్వారా స్వచ్ఛ గన్నవరం లో భాగంగా గన్నవరం ను సుందరంగా తీర్చి దిద్దేందుకు పాలకులు, అధికారులు ముందుకు కొనసాగుతున్నారన్నారు.రోడ్ల వెంబడి చెత్తను,వ్యర్థయాలను వేసేవారికి అవగాహన కల్పించాలని ఒక 10 బృందాలను ఏర్పాటు చేసి గులాబీ పువ్వులను వారికి అందించి వారికి కాలుష్యం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఇందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు.

నిరు పేదలకు అండగా ...

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణం పోలీస్ స్టేషన్ వెనుక ఇందిర కాలని నివాసితులు వెదురు బుట్టలు తయారు చేసుకుని రెక్కాడితే గాని డొక్కాడని ఆర్థిక పరిస్తితులతో జీవనం సాగించే పాలపర్తి కృష్ణ (60) హార్ట్ ఎటాక్ తో నిన్న సాయంత్రం హఠన్మరణం చెందగా ఆ కుటుంబానికి అనుకొని ఆపద వెరసి అంత్యక్రియలు చేయడానికి కూడా లేని ఆర్థిక స్తితి,ఏమి చేయాలో దిక్కు తెలియని పరిస్థితిలో స్థానికుల ద్వార మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ ఛైర్మన్ శ్రీనివాస్ వీణం వారికి తెలుపగా తక్షణ సాయం రూ.3 వేలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు నల్ల సాయిబాబు, 18 వ వార్డు టీడీపీ ఇన్చార్జి సేనాపతి అజయ్ కుమార్, కొనకళ్ళ శివ శంకర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చరిత్రకు ప్రసిద్ధమైన ఘంటసాల : మండలి

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల చరిత్రకు ప్రసిద్ధమైన గ్రామ మని, వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల, నూతన విద్యార్థుల ఆహ్వానానికి హాజరై ఆయన పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ వీరమాచినేని సత్యప్రియ లలిత ఆధ్వర్యంలో నూతన విద్యార్థుల ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రెండో శతాబ్దం నుంచి బౌద్ధుల కాలంలో విద్యా కేంద్రం ఘంటసాల లో ఉండేదని, విద్యకు ప్రసిద్ధమైన గ్రామం ఘంటసాల అని పేర్కొన్నారు. రాష్ట్ర రైతు సంఘం నాయకులు గొట్టిపాటి బ్రహ్మయ్య వ్యవసాయానికి నాంది పలికి అపారమైన మార్పులు తీసుకొచ్చారని, రైతు పురిటిగడ్డగా ఘంటసాల పేరునందిందని, ఈ గ్రామానికి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తీసుకురావడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతం వ్యవసాయానికి ప్రసిద్ధి అని, ప్రతి విద్యార్థి ఒక రైతుగా, నవయుగ శాస్త్రవేత్తగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఘంటసాల పిఎసిఎస్ చైర్ పర్సన్ బండి పరాత్పరరావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

లంకమ్మ అమ్మవారి ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర - అవనిగడ్డ: కూటమి ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం గ్రామదేవత శ్రీ లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అన్ని వర్గాలకు ప్రాధాన్యత లభించేలా ధర్మకర్తల మండలి ఏర్పాటైందన్నారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మనుగా అన్నపరెడ్డి వెంకటస్వామి, ట్రస్టీలుగా తుర్లపాటి రామమోహనరావు, యాసం లంకమ్మ, మత్తి శివపార్వతి, మోపిదేవి శివకుమార్, పులిగడ్డ శివపార్వతి, సైకం శ్రీనివాసరావు, బట్టు మాధవి, నలుకుర్తి రాములు ప్రమాణ స్వీకారం చేయగా, ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మండలి వెంకట్రామ్, కనపర్తి శ్రీనివాసరావు, నందూరి రాజేంద్రప్రసాద్, మత్తి వెంకటేశ్వరరావు, పాలపర్తి శ్యామలానంద, దేవనబోయిన వెంకటేశ్వరరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ములపర్రు గ్రామసచివాలయ గొల్లగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదులకు 11 లక్షలు, చినతుమ్మిడి గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులకు 11 లక్షలు సమగ్ర శిక్ష శాఖ నిధులతో నిర్మాణం పూర్తిచేసుకోగా గురువారం శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ వాటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష విద్యాశాఖ డిఇ ప్రసాద్ ,ఎఇ వి శ్రీనివాసరావు, ఎంఈఓ-1 మొబీనా భాను, ఎంఈఓ-2, ఎ వెంకటేశ్వరరావు సిఆర్పీ అర్జ నాగబాబు, రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్ ,మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు ఒడుగు తులసిరావు ,మండల నీటిసంఘం అధ్యక్షులు బొర్ర కాశీవిశ్వేశ్వరరావు కూటమినాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర - కృత్తివెన్ను : లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు. గురువారం ఆయన పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న పలు సమస్యలను గ్రామస్తులు, ఉపాధ్యాయులు శాసన సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ పర్యటనలో కాగిత గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లను, అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని నిర్మించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే చిన్న పాండ్రాక గ్రామం ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శశి కుమార్, డి ఈ నగేష్, ఏఎంసి చైర్మన్, ఒడుగు తులసిరావు, డిసి చైర్మన్ నెక్కంటి విజయ భాస్కరరావు, జనసేన కన్వీనర్ పంచకర్ల సురేష్, ఎంపీటీసీ సభ్యులు పడవల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు, నాగిడి చెన్నకేశవరావు, కార్యదర్శి యాదంరెడ్డి కొండ, ఉపాధ్యక్షులు సూరగాని బ్రహ్మం, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమలశెట్టి చంద్రమౌళి, కోమాళ్ళపూడి నీటిసంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, శివాలయం చైర్మన్ చేకూరి వెంకటరావు, టీడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు కూనసాని చిన్నా, రావూరి తాతాజీ, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొర్రా మురళీ, పులగం చిన్నబ్బులు, కొప్పర్తి రంగారావు, కొప్పర్తి భాస్కరరావు, ఎంఈఓ ప్రసాదు అధికారులు పాల్గొన్నారు.

నేటినుంచి 'నృత్య శిక్షణా తరగతులు'

విశాలాంధ్ర, కూచిపూడి : నాట్య క్షేత్రమైన కూచిపూడి శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ (మొవ్వ రోడ్డు) లో ఈనెల 12 నుంచి 14 వ తారీకు వరకు మూడు రోజులు పాటు నాట్య శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం విశ్రాంత ప్రధాన ఆచార్యులుకళారత్నడాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి గురువారం వెల్లడించారు. నాట్యంలో ఆయన దగ్గర ఎంపిఏలో శిక్షణ పొందిన నాట్యాచార్యులు చక్రవర్తుల పవన్ కుమార్, నిహారిక చౌదరి ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగే ఈ శిక్షణా తరగతులలో స్వీయ దర్శకత్వంలో రూపొందించిన ప్రముఖవాగ్గేయకారులైన (కేరళ) బెంగళూరు రామ్మూర్తి విరచిత"సంగీత సామ్రాజ్య సంచారిణి"కీర్తనపై నాట్యశిక్షణ, కూచిపూడి నాట్య చరిత్ర, పరిక్రమణసిద్ధాంతం పై అవగాహన తరగతులు, డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవానితోసంగీతం, తాళాలుపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తరగతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి 50 మంది పైగా విద్యార్థులు హాజరవుతారని వెల్లడించారు.

కోరమేను సాగు ప్రారంభం

విశాలాంధ్ర - పెదపారుపూడి : మండలంలోని తమ్మలంపాడు గ్రామంలో వెలగలేటి వెంకటేశ్వరరావు ప్రభుత్వ సహాయముతో కొర మేను చేపల సాగు చేయటానికి సిద్ధం చేసిన యూనిట్ ను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయటానికి తన శక్తికి మించి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా గ్రూపుల ద్వారా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఆ రీతిలోనే కొరమేను చేపలను సాగు చేయటానికి ప్రభుత్వం 4 లక్షల 40 వేల రూపాయలు రుణముగా అందించిందని అన్నారు. దోసపాడులో సాగునీటి సంఘం అధ్యక్షుడు గుండపనేని శ్రీనివాసరావు అన్న తనయుడు మృతి చెందిన విషయం తెలుసుకుని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట్రప్రగడ మట్ట నాగమణి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె ఉమాదేవి, తహసిల్దార్ బి శ్రీను నాయక్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుధాకర్, వెలుగు ఏపిఎం మహంకాళి రావు, టిడిపి సీనియర్ నేత సజ్జ శివకుమార్, గ్రామ సర్పంచ్ స్వాతి, సలగాల తేజ, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **THATI VANI** (Old Name), W/o. **RAMISETTI LAXMI VENKATANATH**, Resident of Door No.10-7, Sri Nagar, Near Bridge, Tadigadapa, Krishna District, Andhra Pradesh - 521137. I have changed my name as **RAMISETTI SRI VANI** (New Name) W/o. **RAMISETTI LAXMI VENKATANATH**. Hereafter my name is known as **RAMISETTI SRI VANI** (New Name) W/o. **RAMISETTI LAXMI VENKATANATH**.

రైతులకు సహకారం

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో గురువారం మధ్యాహ్నం శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.23.94లక్షలతో నిర్మించిన రైతుసేవాకేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపమ ్ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం తపిస్తున్నారనీ, ఉపాధి నిధులతో గ్రామాల్లో రహదారుల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ధాన్యం సేకరణ పెద్దఎత్తున చేపడుతోందనీ, నియోజకవర్గంలో 34వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందనీ, రూ.80.65కోట్లు రైతులకు చెల్లించారనీ, చల్లపల్లి మండలంలో 7137 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ.16.91 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు, ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీ మాలెం పాటి శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, సొసైటీ ఛైర్పర్సన్ యార్లగడ్డ లంకబాబు, ఏఈ బొప్పన శ్రీనివాసరావు, ఏవో కె.మురళీకృష్ణ, డాక్టర్ జయరావు, కూటమి నేతలు, వీఏఏలు పాల్గొన్నారు.

శివసాయి క్షేత్రంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

విశాలాంధ్ర-కంచికచర్ల : అయ్యప్ప నామస్మరణ తో మారుమ్రోగిన శ్రీశివసాయి క్షేత్రం పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కంచికచర్ల శ్రీ శివసాయి క్షేత్రం, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మహా పడిపూజ మహోత్సవం ఆద్యంతం భక్తి పరవశ్యంతో వైభవోపేతంగా జరిగింది. అయ్యప్పల గానామృతం, అయ్యప్పల శరణు ఘోషతో ఆలయ పరిసరాలు మారు మ్రోగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ కె. పద్మనాభన్ నంబూద్రి (పప్పా గురు స్వామి) వారి నేతృత్వంలో విఘ్నేశ్వర పూజ, అగ్నిగుండం, కలశపూజ, మహా పడిపూజ శాస్త్రోపయుక్తంగా కేరళ సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ భక్తులలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించింది.

పారిశుద్ధ్య కార్మికులందరికీ రూ.24,500 జీతం చెల్లించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు మేరకు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ జనరల్ బడ్జెట్ ద్వారా పనిచేస్తున్న కార్మికులకు చెల్లిస్తున్న విధంగా ఈఎస్ఐ, పిఎఫ్ కలుపుకొని 24500 జీతం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా డిమాండ్ చేశారు. నగరపాలకు సంస్థ కార్యాలయం వద్ద సిల్ట్ కార్మికులతో గురువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టాలను అర్థం చేసుకొని కమీషనర్ జనరల్ బడ్జెట్ ద్వారా తీసుకున్న నూతన కార్మికులకు రూ.24,500 జీతం చెల్లించటం హర్షణీయమని అన్నారు. వీరికి చెల్లిస్తున్న విధంగా మిగిలిన పారిశుద్ధ్య కార్మికులందరికీ కూడా ఇదే జీతాన్ని అమలు చేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులు అందరూ పేద కుటుంబాలకు చెందిన వారని, వీరంతా నగరపాలక సంస్థనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. వీరందరికీ కూడా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రజా ఆరోగ్య విభాగంలోనే చెల్లిస్తున్న విధంగానే జీతాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమానికి యూనియన్ కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, గౌరవ అధ్యక్షులు జాకీ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలే టార్గెట్

విశాలాంధ్ర, మైలవరం : మండలంలో కొన్ని నెలలుగా దేవాలయాలే టార్గెట్‌గా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న వారిని గురువారం అరెస్ట్ చేశారు. మైల వరం సబ్ డివిజన్ మైలవరం సర్కిల్ పరిధిలో దేవాలయాలలో చోరీల గురించి సీపీ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు రూరల్ జోన్ డిసిపి పి లక్ష్మీనారాయణ సూచనల మేరకు ఏసీబీ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో మైలవరం సీఐ దాడి చంద్రశేఖర్ పర్యవేక్షణలో మైలవరం సర్కిల్లోని మైలవరం రెడ్డిగూడెం జి కొండూరు ఎస్ఐ, సిబ్బంది టీములుగా ఏర్పడి, దర్యాప్తు చేసి వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ మైలవరం మండలం పరిధిలోని గ్రామ శివారులోని దేవాలయాలను టార్గెట్‌గా చేసుకొని కొంతమంది టీమ్‌గా ఏర్పడి, దేవాలయంలోని బంగారు వెండి ఆభరణాలను చోరీ చేసి విక్రయించి జల్సాలు చేస్తున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 26 లక్షల 50 వేల రూపాయల విలువ గలిగిన బంగారు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కమిటీ సభ్యులకు దేవాలయాల్లోని బంగారు ఆభరణాలను ఊరేగింపు జాతర సమయాలలో మాత్రమే అలంకరించుకోవాలని, మిగతా సమయాలలో లాకర్లు, భద్రత కలిగిన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఉంచుకోవాలని, దానికి అనుగుణంగా మేము భద్రత కల్పిస్తామని తెలియజేశారు. సందర్భంగా డిసిపి పి.లక్ష్మీనారాయణ సిబ్బందిని రివార్డుతో సత్కరించారు.

వైభవంగా భవానీ దీక్షల విరమణలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడలోని ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తారు. ఈనెల 11వతేదీ నుంచి 15వతేదీ వరకు భవానీ దీక్షా విరమణలు కొనసాగనున్నాయి. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతుంది. ఇరుముడులను సమర్పించేందుకు మూడు హోమగుండాలను ఏర్పాటు చేశారు. 41 రోజుల పాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీ మాలధారణ వేసిన వారికి ప్రత్యేక క్యూలైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు 7లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. లక్షలాదిగా తరలి వచ్చే భవానీలకు మంచి నీరు, ఉచిత ప్రసాదం, అందిస్తున్నారు. ఇక 4వేల మంది పోలీసు సిబ్బంది, 400పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్టం చేశారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11 నుంచి 16 వరకు నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2015 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశారు. 9కీలో మీటర్ల మేర గిరి ప్రదక్షిణ కొనసాగనుంది. సామాన్య భక్తుడికి పెద్ద పీఠం వేస్తూ అని లైన్లు ఉచిత క్యూలైన్లుగా అధికారులు మార్చేశారు.

ట్రాఫిక్ కష్టాలకు 'స్వాగతం'

- చిట్టినగర్‌లో కొందరు నేతల భారీ హోర్డింగ్
- ట్రాఫిక్‌కు అంతరాయం, భవానీలకు ఇక్కట్లు
- సమస్యను గుర్తించి మధ్యాహ్నానికి హోర్డింగ్ తొలగించిన పోలీసులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొందరు నాయకుల అత్యుత్సాహం భవానీమాల ధరించిన భక్తులతోపాటు సామాన్య ప్రజలకు కష్టాలు తప్పలేదు. భవానీ దీక్షల విరమణ సందర్భంగా గిరిప్రదక్షణ చేసే భక్తులకు స్వాగతం పలుకుతూ గురువారం ఉదయం విజయవాడ చిట్టినగర్ లో భారీ స్వాగత హెూర్డింగ్ పెట్టారు. దాదాపు 2 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తులో ఉన్న ఈ హెూర్డింగ్ వల్ల రోడ్డు కుచించుకుపోయింది. ఒకవైపు హెూర్డింగ్ రోడ్డు మధ్యలో పెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. భవానీలు నడిచి వెళ్లేందుకు స్థలం సరిపోవడం లేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అయితే ఈ విషయాన్ని అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, మీడియా ప్రతినిధులు గుర్తించి ఫొటోలు తీసి టూటౌ సీఐ కొండలరావు దృష్టికి తీసుకెళ్లడంతో మధ్యాహ్నం ఆ హెూర్డింగ్ ను తొలగించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడండి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భవాని భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ గురువారం వినాయకుని గుడి, కెనాల్ రోడ్, మోడల్ గెస్ట్ హౌస్, కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవాని దీక్షల విరమణకు భవాని భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని త్రాగునీరు సౌకర్యంలో ఏ ఇబ్బందులు కలగకూడదని, భక్తుల కోసం పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని, సామాన్ల భద్రపరిచే ప్రదేశం, చెప్పుల స్టాండ్లలో సిబ్బందితో అందరూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. మరుగుదొడ్లు అన్ని పరిశుభ్రంగా ఉంచాలని, మొబైల్ టాయిలెట్స్‌పై మరుగుదొడ్డు అని తెలిసేందుకు సూచికలు ఏర్పాటు చేయాలని, డ్రోన్లతో నిరంతరం పారిశుద్ధ్య నిర్వాహణ పర్యవేక్షిస్తుండాలని, కన్వేయర్ బెల్ట్, వాహనాలతో నిరంతరాయంగా ఎర్ర దుస్తులను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, ఇన్‌చార్జి చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాసన్, డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్లంకిలో నేడు ప్రజా దర్బార్

విశాలాంధ్ర వీరులపాడు : మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొంటారని తెలిపారు. దీనిలో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని,మండల ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామూహిక సమస్యలు, వినతులు, ఇతర అవసరాలను నేరుగా తెలుసుకుని, వాటికి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని, మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని సూర్యారావుపేట సెక్షన్, సిటీ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు నిమిత్తము ఈ నెల 12వ తేదీ ఉదయం 8 నుండి 10.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ పి రవీంద్రబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.నక్కలరోడ్డు, గోపరాజు రామచంద్రరావు వీధి, చిలుకు దుర్గయ్య వీధి, గోవిందరాజులు నాయుడు వీధి, నరసింహారావు నాయుడు వీధి, కాళేశ్వరావు రోడ్, వెంకటరత్నం వీధి, ఏలూరురోడ్డు గోగ్రై దొడ్డి ఏరియా,సోనోవిజన్ (పాత విజయటాకీస్) ఏరియా, విష్ణు వర్ధనరావు వీధి, పీసపాటివారి, తాడేపల్లి వారి వీధి, కోకా చలపతిరావు వీధి, డోర్నకల్ రోడ్ ఎండోకేర్ హాస్పిటల్ ఏరియా లలో విద్యుత్ సరఫరా ఆపుతారని సహకరించగలరని కోరారు.

న్యాయం గెలిచింది

విశాలాంధ్ర -గంపలగూడెం : మండలంలో గతం లో తెలుగుదేశం పార్టీ నేతల పై అక్రమంగా పెట్టిన కేసును నేడు న్యాయస్థానం కొట్టివేసిందని టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి మండల తెదేపా నేతలను ఇబ్బందులు పెట్టారు. నేడు ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం. తప్పుడుకేసుగా నిర్ధారణ కావడంతో కేసును కొట్టివేశారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షు లు ఎం. రామకృష్ణ (ఎంఆర్‌కె), మాజీ అధ్యక్షులు రేగళ్ల. వీరారెడ్డి, చిన్న కొమేర సహకార సంఘం మాజీ అధ్యక్షులు వేముల. వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి డి.వి .కృష్ణారావు, మాజీ ఎంపిటిసి నల్లగట్ల. రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం

విశాలాంధ్ర -గంపలగూడెం : గంపలగూడెం మండలం కనుమూరు గ్రామంలో గురువారం నాడు గ్రామ సర్పంచి మంద .మారేశ్వరి ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీసభ్యులు చెరుకు.నరసారెడ్డి వైస్ ఎంపీపీ పగడాల. రాజేశ్వరి ఉపసర్పంచ్ అట్లూరి. వెంకట కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇక్బాల్ మృతి పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగర కమ్యూనిస్టు పార్టీ మాజీ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఇక్బాల్ (67) గురువారం తెల్లవారుజామున వారి ఇంటి వద్ద ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఈయనకు భార్య, ఇద్దరు సంతానం. అఖిల భారత యువజన సమాఖ్య పాతబస్తీ లో ఉన్న అలీ నగర్ యూనిట్ లో చేరి యువజన సమాఖ్యలో చురుకైన పాత్ర పోషించారు 1980 పార్టీ సభ్యత్వం పొందిన నాటి నుండి నేటి వరకు పార్టీలో కొనసాగుతున్నారు. పాత 4వ డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శిగా పనిచేసిన కాలంలో నాటి కార్పొరేటర్లుగా ఉన్న దాసరి తనోజ్ దాసు, డి.వి.రమణ బాబు గెలుపుకై ఎనలేని కృషి చేసారు. కొండా ప్రాంతాలలో ఉన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిదులు దృష్టికి తీసుకొనివెళ్ళి సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం వలన స్థానిక ప్రజలలో మంచి గుర్తింపు పొందారు. పార్టీ ప్రస్థానంలో నగర పార్టీ కార్యవర్గ సభ్యులుగా పనిచేసారు, వారి కుటుంబ సభ్యులు పార్టీ వైపు ఆకర్షితులను చేసారు. కుమారుడు మొహిద్దీన్ యువజన సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి గా పని చేసారు. ఆయన మరణ వార్త తెలియగానే నగర పార్టీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు పార్టీ పతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. అయన భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించినవారిలో జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ సహాయ కార్యదర్సులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆర్.యాకోబు, నగర ర్టీ నాయకులు తాడి పైడయ్య, కొట్టు రమణారావు, డి.వి.రమణబాబు, ఎస్.కె.నజీర్, డివిజన్ పార్టీ కార్యదర్సులు ఆర్.మైకేల్, కె.వెంకటేశ్వరావు, పగిడికత్తుల రాము, మురుగేషన్ రాము, ఏఐటీయూసీ నాయకులు చీర్ల రామస్వామి, బెవర శ్రీను, ఆర్. ప్రభుదాస్, చీకటి సైదారావు, ప్రజానాట్యమండలి నాయకులు ఆర్ పిచ్చయ్య, మహిళా సమాఖ్య నాయకులు దుర్గాసి రావణమ్మ, ఆర్ అనసూయా తదితరులు ఉన్నారు.

ఏపీఎన్జీజీవో నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేట యూనిట్ (విస్సన్నపేట, రెడ్డిగూడెం, చాట్రాయి మండలాలు) ఏపీ ఎన్జీజీవో సంఘం నూతన కార్యవర్గం విస్సన్నపేట సంఘ భవనంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా నాయకురాలు కె.శివలీల ప్రకటించారు. సంఘం అధ్యక్షునిగా కె.రవికుమార్, కార్యదర్శిగా ఫణికుమార్, సహాయాధ్యక్షులుగా ఎన్.రాజేశేఖర్, కోశాధికారిగా సిహెచ్.చిన్నరాట్నాలు ఎన్నికయ్యారన్నారు. ఉపాధ్యక్షులుగా వి.జయరాజు, ఎం.కోటేష్, సంయుక్త కార్యదర్శులుగా పి.అర్జునరావు, ఎం.రామ గంగాధర్, వి.అజయ్, మహిళా విభాగం సహాయ కార్యదర్శిగా ఎ.విజయభారతి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి సహాయ ఎన్నికల అధికారిగా డిఎస్ఎల్.శ్రీనివాస్, పరిశీలకునిగా గోపాలకృష్ణ వ్యవహరించారు. ఎన్నికల అనంతరం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్, ఉపాధ్యక్షులు రాజబాబు, రాజశేఖర్‌లు అభినందించారు.

జిల్లా నేతను సన్మానించిన మండల కార్యవర్గం

విశాలాంధ్ర, విస్సన్నపేట : ఏపీఎన్జీజీవో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, తిరువూరు డివిజన్ పౌరసంబంధాలశాఖ అధికారి వేమూరి ప్రసాద్‌ను గురువారం ఏపీఎన్జీజీవో విస్సన్నపేట యూనిట్ సంఘం బాధ్యులు ఘనంగా సన్మానించారు. విస్సన్నపేట సామాజిక వైద్యశాలకు ఆయన రాగా, అక్కడ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పావని లక్ష్మి, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.రవికుమార్, ఫణికుమార్, సంయుక్త కార్యదర్శి రామ గంగాధర్ తదితరులు ఘనంగా సన్మానించారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడు మృతి

విశాలాంధ్ర-ఏ కొండూరు: మండలంలోని మత్రియ తండా గ్రామ పంచాయతీకి చెందిన బర్మావత్ బాలాజీ (47) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలాజీ కిడ్నీ వ్యాధితో ఐదేళ్లుగా బాధపడుతున్నాడు. అతనికి వైద్య ఖర్చులు నిమిత్తం లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన తన భర్త తనకు దక్కలేదని భార్య కన్నీరు మున్నీరుగా విలపించింది కిడ్నీ వ్యాధి మరణాలతో మండలంలోని గిరిజన తండాలలో విషాద ఛాయలు అలముకుంటున్నాయి. రెండు నెలల్లో కిడ్నీ వ్యాధిగ్రస్తులు రోజు విడిచి రోజు మృతి చెందడంతో మండలంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులు భయాందోళనల మధ్య బ్రతుకును వెళ్ళ దీస్తున్నారు మృతుడు బాలాజీకి ఇద్దరు సంతానం కాగా కుమారుడు పుట్టుకతో మానసిక శారీరక వికలాంగుడు అవ్వడంతో తన కుటుంబానికి ఇక దిక్కుఎవరని భార్య తన గోడును వెల్లబుచ్చుకుంది.

In The Court Of The Hon'ble 4th Additional District Judge- Cum Prl Family Judge At Vijayawada
F.C.O.P. No : 1690/2021

Between :
Akkarapaka Bhaskarachari .... Petitioner
And
Akkarapaka Neelima .... Respondent
To :
Respondent : Akkarapaka Neelima, W/o Bhaskarachari, Hindu, Aged about 49 Years, Business, R/o D.No. 24-28/2-33, Narasimha Rao Street, Rokallapalem, Durgapuram, Vijayawada- 520003, NTR District.

పై నెంబరు దావాలోని ప్రతివాదులైన మీరు పై కోర్టువారి ఎదుట మీ యొక్క హాజరు నిమిత్తం ది. **31-12-2025వ తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు** మీరు స్వయంగా కానీ, మీ తరపు న్యాయవాది ద్వారా కానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొగలరు. లేనియెడల పై నెంబరు గల దావాను మీ పరోక్షమునందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 31-12-2025

CH.V.Kavya, Advocate,
D.No. 7-72/3, Bank Center, Kondapalli,
N.T.R.District- 521228.
Cell : 7731911364

తిరువూరు అభివృద్ధి పరవళ్లు : కొలకపూడి

విశాలాంధ్ర-తిరువూరు: నియోజకవర్గం అభివృద్ధిలో కీలకంగా నిలిచే రహదారి పనులకు కూటమి ప్రభుత్వం భారీ నిధుల మంజూరు చేసింది. నాలుగు మండలాలు, పట్టణంలో అత్యవసరంగా అవసరమైన రహదారుల నిర్మాణం, పునఃర్నిర్మాణం కోసం మొత్తం రూ.43.3 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. పట్టణం నుంచి గ్రామాల వరకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని శాసన సభ్యుడు వెల్లడించాడు. పంచాయతీ రాజ్ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం కలిసి నియోజకవర్గ రహదారులకు భారీ నిధులు విడుదల చేశాయని వివరించాడు. ఈ నిధులకు సంబంధించిన జీవోలు విడుదల కావడంతో నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక దశ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ నిధులతో చేపట్టే పనులు పూర్తికాగానే గ్రామీణ రవాణా వ్యవస్థలు,వ్యవసాయ పంటల రవాణా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు, పట్టణంలో రహదారి సమస్యలు గణనీయంగా తగ్గుతాయి అని ఆయన పేర్కొన్నారు. తిరువూరు నియోజకవర్గ రహదారి అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినందుకు సీఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌కు ధన్యవాదాలు తెలిపాడు.తిరువూరు నియోజకవర్గంలో మంజూరు అయిన నిధుల విభజన వివరాలు వెల్లడించారు.పంచాయతీ రాజ్ శాఖ నుండి సీసీ మరియు బి టి రోడ్లు18.8 కోట్లు, ఆర్ ఎం డి శాఖ ముఖ్య రహదారులు 15 కోట్లు, తిరువూరు నగర పంచాయిత సీసీ రోడ్లు 9.5 కోట్లు, మొత్తం మంజూరు 43.3 కోట్లు మంజూరైనట్టుగా వెల్లడించారు.త్వరలోనే వీటికి సంబంధించిన పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లేకుండానే భవన నిర్మాణ పనులు

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో రూ.కోట్లతో జరుగుతున్న భవన నిర్మాణ పనులపై పర్యవేక్షణ కొరవడుతోన్న విషయం కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే...స్థానిక సచివాలయం-3 సమీపంలో ఉన్న ఎస్సీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరగా, ప్రభుత్వం ఈ భవనం స్థానంలో నూతన భవనానికి ఇటీవల శంకుస్థాపన చేసింది. ఈ భవన నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేసింది. ఈ భవనం పునాదులు తీసి, పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ఈ భవన నిర్మాణం కాంక్రీటు పనులు జరుగుతున్నాయి.

సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

విశాలాంధ్ర-గంపలగూడెం. : జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగుతోందని, రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కృషిచేస్తున్నారని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ గురువారం తెలిపారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ తిరువూరు ఆర్డీఓ కె.మాధురితో కలిసి గంపలగూడెం, పెదకొమిరలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తనిఖీ చేశారు. స్థానిక రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులుఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు సేవలు అందించడంలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు డివిజన్లో 53, నందిగామ డివిజన్‌లో 46, విజయవాడ డివిజన్లో 37రైతుసేవాకేంద్రాలు (ఆర్ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కార్యకలాపాలనుకొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 23,21,400 గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 70,156 మెట్రికటన్నులధాన్యం కొనుగోలు జరిగిందనిరైతులకు దాదాపు రూ. 146 కోట్ల నగదు మొత్తాన్ని 24 గంటలలోపే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఎస్.ఇలక్కియవెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కే. మాధురి ,స్థానిక వ్యవసాయ అధికారి వల్లభనేని హరీష్‌కుమార్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

విస్సన్నపేట ఎంపీపీగా మల్లయ్య

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేటలో గురువారం నిర్వహించిన మండలపరిషత్తు అధ్యక్ష ఎన్నికల్లో విస్సన్నపేట-6 ఎంపీటీసీ సభ్యుడు గద్దల మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన తిరువూరు ఆర్డీవో డా.కె.మాధురి ప్రకటించారు. మండలంలో మొత్తం 17 స్థానాలు ఉండగా, గతంలో జరిగిన ఎన్నికల్లో అన్నింటినీ వైసీపీ సొంతం చేసుకుంది. నాడు ఎంపీపీగా విస్సన్నపేట-5 సభ్యురాలు పిల్లి మెర్సీ వనజాక్షి ఎన్నికవ్వగా, ఇటీవల వ్యక్తిగత కారణాలతో ఆమె రాజీనామా చేశారు. తాజాగా ప్రభుత్వం అధ్యక్ష స్థానానికి ఎన్నిక నిర్వహించారు. ఎన్నికకు ముందే వైసీపీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, రాష్ట్ర నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి తదితర నాయకత్వం విస్సన్నపేట ఉపసర్పంచి మందపాటి సత్యనారాయణరెడ్డి గృహంలో ఎంపీటీసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎంపీపీగా గద్దల మల్లయ్య, మేడా తిరుపతిరావు(తాతకుంట్ల), చాట్ల మణి(తెల్లదేవరపల్లి) పోటీకి ముందుకు రాగా, వీరితో చర్చలు జరిపి, మల్లయ్యను ఎంపీపీ అభ్యర్థిగా ఎంపిక చేసి, 11 గంటల సమయానికి మండలపరిషత్తు కార్యాలయానికి తీసుకొచ్చారు. అధ్యక్ష స్థానానికి మల్లయ్య ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి, ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా ఎన్నికకు పర్యవేక్షకురాలిగా వ్యవహరించారు.

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No : 114/2024

Between :
Canara Bank Madhu Nagar Branch Vijayawada, Rep by its Cheaf Manager .... Plaintiff
And
M/S Sri Vijaya Lakshmi Sarees Rep by its Prop. S.Siva Kumar S/o Subrahmanyam, Shop No. 4, Sri Chandra Appartments, Near SBI Prajasakthi Nagar Branch, Vijayawada- 520010 .... Defendant

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై **రూ.03,31,672-29** పైసలుకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తం **ది.22-12-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** మీరు శ్రీ కోర్టువారి ఎదుట స్వయముగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దాసు త్రివిక్రమవ్యాస్
వాది బ్యాంకు తరపు న్యాయవాది
స్వామిస్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ - 520003
సెల్ : 6281451118
విజయవాడ, తేది : 08-12-2025

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఓ.ఎస్.నెం.108/2024

Between:
Canara Bank, Machavaram Branch, Vijayawada, Rep by its Senior Manager **- Plaintiff**
AND
Bh. Anil Kumar and anothers **- Defendants**

To
Upputhala Naresh Kumar,
S/o. Srinivasa Rao,
R/o. D.No.21-11-5/6, Flot No.102,
Sri Krishna Homes, 5th lane,
Sai baba colony, Madhura Nagar,
Vijayawada - 520011.
- Defendant No.2

పై నంబరు దావా వాది బ్యాంకువారు ప్రతివాదులపై దావా బాకీ **రూ.4,06,332-32** పైసలుకు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొనే నిమిత్తం ది. **22-12-2025వ తేదీన ఉదయం 10.30గం॥లకు** పైకోర్టువారి ఎదుట స్వయముగా గాని లేక న్యాయవాదిద్వారా గాని హాజరై అక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

దాసు త్రివిక్రమవ్యాస్
వాది బ్యాంకు తరపు న్యాయవాది
స్వామిస్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ - 520003
సెల్ : 6281451118
విజయవాడ, తేది : 08-12-2025

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలి

- లోక్‌సభలో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-నరసరావుపేట : ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ వల్ల పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, సంక్షోభంలో ఉన్న పత్తి రైతులను కేంద్రం ఆదుకోవాలని టీడీపీ ఫ్లోర్ లీడర్ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్ సభలో ప్రస్తావించారు. ఈ తుఫాన్ వల్ల సుమారు 1.08 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిందని, 1.25 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి పంట రంగు మారటం కానీ, పాడవ్వటం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు, గుంటూరు, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఎక్కువగా పంట దెబ్బతిందన్నారు. ఈ ఏడాది సీసీఐ తీసుకొచ్చిన స్లాట్ సిస్టమ్ వల్ల రైతులు పత్తిని అమ్ముకునేందుకు మరీ ఇబ్బందిపడుతున్నారని, ఈ స్లాట్‌లను మరింత పెంచాలని కోరారు. పల్నాడులోని పిడుగురాళ్ల, నడికుడి, నరసరావుపేటలో ఉన్న 4 జిన్నింగ్ మిల్స్‌లో 5450 క్వింటాల్ల ప్రత్తి ప్రాసెస్ చేయగల సామర్థ్యం ఉండి కూడా కేవలం 3550 క్వింటాళ్లను ఈ స్లాట్ సిస్టమ్ వల్ల ప్రాసెస్ చేస్తున్నాయని కేంద్రం చొరవ చూపి సమస్యను పరిష్కారం చేసి, రైతులు తమ పత్తిని అమ్ముకోవడానికి వీలుగా సీసీఐ అన్ని జిన్నింగ్ మిల్లుల్లో స్లాట్లను పొడిగించాలన్నారు. అలాగే వర్షం వల్ల రంగు మారిన, తేమ ఉన్న పంటను రేటు తక్కువ అయినా కొనుగోలు చేయాలని కోరారు. సీసీఐ పత్తి తేమ విషయంలో విధించిన నిబంధనలను 18 శాతానికి సడలించాలని కోరారు.

స్ట్రీట్ లైటింగ్ పనులు పూర్తి చేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు పనులు వారంలోగా పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాలలో స్ట్రీట్ లైట్లు వెలగాలని, ఏర్పాటు చేసిన అన్ని పోల్స్‌కు లైట్లు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన సామగ్రిని వెంటనే తీసుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇంచార్జ్ యస్.ఈ సుందర్రామి రెడ్డి, ఈ.ఈలు వేణు, కోటేశ్వరరావు, మేనేజర్‌బాలాజీబాష, డి.ఈ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు, ఆర్టీసీ, ధాన్యం సేకరణ, రైతులకు సేవలు తదితర ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ పంపిణీ, రిజిస్ట్రేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య సేవలు వంటి ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా అధికారులు పనిచేయాలని, లబ్ధిదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వ కంగా ఉండాలన్నారు. పెన్షన్లను లబ్ధిదారులకు ఇంటివద్దే అందించాలని, అవినీతికి తావు లేకుండా ఉండాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు గురించి ప్రజలలో అవగాహన కలిగించి, దళారీ వ్యవస్థ లేకుండా రిజిస్ట్రేషన్ సేవలుండేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజల సంతృప్తి మేరకు సేవలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందుటకు ప్రయత్నిస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ సేఫ్టీ బలోపేతానికి ఏపీ ప్రభుత్వం-ఏఎన్‌యూ మధ్య ఎంఓయూ

విశాలాంధ్ర-మంగళగిరి: ఆంధ్రప్రదేశ్‌లో పారి శ్రామిక భద్రతా ప్రమాణాలను మెరుగు పరచేం దుకు ఏపీ ప్రభుత్వం, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం మధ్య గురువారం కీలక అవగా హన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర సచివాలయంలో లేబర్, ఫ్యాక్టరీస్, బాయి లర్లు అండ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ మంత్రి వసంశెట్టి సుబాష్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీకి సంబంధించి శిక్షణ, పరిశోధన, సాంకేతికపరమైన సహకారాన్ని బలోపేతం చేయడం ఎంఓయూ ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. ప్రమాదకర ప్రక్రియలు ఉన్న ఫ్యాక్టరీల్లో కార్మికుల వృత్తి ఆరోగ్యం, పారిశ్రామిక భద్రత, సంక్షేమ చర్యలను శాస్త్రీయ విధానాలతో మెరుగుపరచేందుకు ఇరుపక్షాలు కలిసి పనిచేయనున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ తరపున డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.మోహన్‌రావు, జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎస్.ఉషశ్రీ, విశ్వవిద్యాలయ తరపున రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, ఫైర్ అండ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ విభాగాధిపతి సునీల్ మహంతి పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

గుంటూరు సిటి, నందివెలుగు రోడ్డు, పాత గుంటూరు, గాంధీనగర్ జీరో లైను, డోరు నెం. 53-84 కాపురస్తులు గరికపాటి విజయ ప్రసాద్ గారి కుమారుడు గరికపాటి శివ నాగ సతీష్ అను నేను తెలియచేయునది ఏమనగా...

నా స్వాధీన హక్కు భుక్తములలో గల ఆస్తి గుంటూరు గ్రామ డి.నెం.546, రు చ.గ. 865 లు స్థలము అందలి రేకుల యిల్లు గా ది.12-07-2019వ తేదీన రిజిస్టరు వీలునామా దస్తావేజు నెం.226/2019రు గా చిట్టచివరి వీలునామా గా నా తల్లి గారు అయిన గరికపాటి విజయ ప్రసాద్ గారి భార్య గరికపాటి సత్యవతి గారు నాకు రిజిస్టరు చేయించియిచ్చిన రీత్యా నా తల్లి గారు ది.21-07-2019వ తేదిన మరణించిన దరిమిలా వీలునామాలోని అంశముల ప్రకారం నాకు సంక్రమించిన ఆస్తికి లింకు ది.16-08-1985వ తేదిన అన్ రిజిస్టరు వీలునామా దస్తావేజును నేను గుంటూరు సిటి, పాతగుంటూరు నందు ఫోటోస్టాట్ కొరకు వెళ్ళిన సమయములో సదరు లింకు దస్తావేజు వాస్తవముగా ది.20-11-2025 వ తేదిన పోయినది. సదరు లింకు అన్ రిజిస్టరు వీలునామా నా తల్లి గారు అయిన గరికపాటి సత్యవతి గారి పేరున ఉన్నది. కావున సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో అందజేసిన యెడల తగిన పారితోషికము యివ్వబడును.

గరికపాటి శివనాగ సతీష్, గుంటూరు. సెల్: 9000453739

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటి, కంకరగుంట, పెట్రోలు బంకు సమీపమందలి, డోరు నెం.28-1-78రు కాపురస్తులు షేక్ సాహెబ్ పీరాన్ గారి కుమారుడు షేక్ మొయినుద్దీన్ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా-

నా క్లయింటు పేరిట గుంటూరు సిటి, ఆటోనగర్ ఫేస్ 1 & 2, ప్లాటు నెం.236, డోరు నెం.8-28-202 గల ఆర్‌సిసి షాపులు కలవు. సదరు షాపులు నా క్లయింటు పేరిటకు ది.21-09-2006న షేక్ చాంద్‌బాషా గారి నుండి శ్రీ పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిస్టరు కాబడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీతో కూడిన అస్వాధీనపు విక్రయ అగ్రిమెంటు ద.నెం.6603/2006రు ఒరిజినల్‌ను ది.21-11-2025న నల్లపాడు నుండి ఇన్నర్ రింగురోడ్డుకు నా క్లయింటు తన టూవీలర్‌పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నారు.

సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసి తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ 15 రోజులలోగా తెలియజేయగలరు. అట్లుకాక సదరు దస్తావేజులను దుర్వినియోగపరిచిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు: పులివర్తి శ్రీనివాస్, ఎం.ఎ., ఎం.ఎల్., ఎం.ఎల్.ఎం. అడ్వకేట్, చిరునామా: అరండల్‌పేట 6/4వ లైను, గుంటూరు, సెల్: 9885652296

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్.నెం.403/2023

పిటీషన్: మెస్సర్స్ గాయత్రి బిల్డర్స్ తరపున మేనేజింగ్ పార్టనర్, కొప్పుకొండ ఏసుబాబు వగైరా ...వాదులు

మరియు

యర్లపల్లి వెంకటేశ్వరరావు వగైరాలు ...ప్రతివాదులు

టు,

D-3: శ్రీమతి మున్నవ శారదా, భర్త.లేటు మున్నవ తిరుపతయ్య, నివాసం.యల్.ఐ.సి.కాలనీ 1వలైను, విజయలక్ష్మి ప్యారడైజ్, ప్లాటు నెం.202, స్తంభాలగరువు, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో వాది తనకు రావాల్సిన మార్టుగేజ్ బాకీ వసూలు కొరకు దాఖలు చేసిన దావాలో 3వప్రతివాదికి పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు తెలియజేయమని ది.17-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో సదరు దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది:17-12-2025

యంగలశెట్టి శివ సూర్య నారాయణ (రమేష్ బాబు), వాది తరపు అడ్వకేట్, 3వలైను కన్నా వారి తోట, గుంటూరు

బాల్య వివాహాల రహిత జిల్లాగా కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా బాల్య వివాహాల రహిత జిల్లాగా ఆవిష్కృతం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలను తల్లిదండ్రులు గ్రహించాలని చెప్పారు. బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. బాల్య వివాహ ముక్త్ భారత్ (బి.వి. ఎం.బి) కార్యక్రమంపై వంద రోజుల ప్రచార కార్యక్రమంపై కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతా లను గుర్తించి అక్కడ ఎక్కువగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచి చిన్నారులకు విద్యా వకాశాలు, ఉన్నత ఉద్యోగ అవకా శాలుపై కౌన్సెలింగ్ ఇవ్వాలని తద్వారా స్ఫూర్తిని నింపాలని తెలిపారు. మహిళా సాధికారత పైన స్పష్టమైన అవగాహన కల్పిం చాలని అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారణకు ప్రభుత్వం జి.ఓ నంబరు 31, 39తో ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. ఇందులో వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఉన్నాయన్నారు. ఈ సమావేశ ంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జీఎంసీ ఉప కమిషనర్ శ్రీనివాసరావు, తెనాలి మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పల నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికా రత అధికారి పి.మురళీ ధర్, కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎ.గాయత్రి దేవి, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, పాల్గొన్నారు.

సీఎం గ్రీవెన్స్ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న 'గ్రీవెన్స్', పార్టీ శ్రేణులతో సమావేశ కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రత, బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా పరిశీలించారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చే ప్రజలకు, వీఐపీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. వాహనాలను కేటాయించిన ప్రదేశాల్లోనే నిలిపి, ట్రాఫిక్ క్లియర్ చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రతీ వ్యక్తిని పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా సిబ్బందికి సూచించారు. కార్యక్రమం ముగిసే వరకు అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే ఉంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. అదనపు ఎస్పీ ఏటీవీ రవికుమార్(ఎల్ అండ్ ఓ), తెనాలి డీఎస్పీ జనార్ధన్ రావు, ఎస్బీ డీఎస్పీ గొట్టిపాటి శ్రీనివాసులు, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

కనపర్తి కృపాదాసుకు సన్మానం

విశాలాంధ్ర-తెనాలి : సీపీఐ శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని తెనాలి నియోజకవర్గంలో పార్టీ ముఖ్య నాయకులు, సానుభూతి పరులను కలిసి వారి సేవలను స్మరించుకునే కార్యక్రమాలను పార్టీ చేపడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెనాలి మాజీ నియోజకవర్గ కార్యదర్శి, పార్టీకి ఎనలేని సేవలు అందించిన కనపర్తి కృపాదాసును జిల్లా నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు, తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుపల్లి సింగారావు కలిసి కనపర్తి కృపాదాసును శాలువాతో సత్కరించారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ కనపర్తి కృపాదాసు దశాబ్దంపైగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేసి అనేక ప్రజా పోరాటాలు, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. 93 ఏళ్ల వయసులో కూడా పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్న నాయకుల్లో ఆయన ఒకరని కొనియాడారు. అలాగే ఎస్టీయూ రాష్ట్ర నాయకుడిగానూ విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. అలాంటి మహానుభావుల ఆశయ సాధనకై నేటి యువతరం పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గండు శివ నాగరాజు, భవన నిర్మాణ కార్మిక నాయకుడు ఎం.రామారావు పాల్గొన్నారు.

గొట్టిపాడు-ఏబీ పాలెం రహదారికి రూ.2.17 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రత్తిపాడు మండలంలో గొట్టిపాడు-ఏబీ పాలెం రహదారికి ప్రభుత్వం రూ.2.17 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ నుండి 970 నంబరుతో ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు. ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని సంబంధిత గ్రామ ప్రజలు అనేక సార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో వినతులు సమర్పించడం జరిగిందని తెలిపారు.

నూతన డీఈఓకు అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరుకలెక్టరేట్ : గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్ సలీం భాషాను గురువారం సాయంత్రం నోబుల్‌టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.హైమరావు ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు కలిసి అభినందించడం జరిగింది. నూతన డీఈఓ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా రాష్ట్రంలోనే పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలుస్తుందని ఆశిస్తున్నట్లు హైమారావు అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా అధ్యక్షులు పి.సాయి విశ్వనాథ్ తెలిపారు. డీఈఓ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి తాను పాఠశాలల పర్యవేక్షణలోనే ఉంటానని, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, పదో తరగతి విద్యార్థుల సంపూర్ణ వికాసానికి ఉపాధ్యాయులు దోహదపడాలని ఆయన కోరారు. నూతన జిల్లా విద్యాశాఖ అధికారిని దుశ్శాలువాతో సన్మానించారు. రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.భాస్కరరావు, అసోసియేట్ అధ్యక్షులు పి.లలితబాబు, గుంటూరు నగర అధ్యక్షులు కేవీరాఘవులు, పాల్గొన్నారు.

పదవీ వ్యామోహంతో అధ్యక్ష పదవిని చేపట్టారు

విశాలాంధ్ర-మంగళగిరి : పదవి వ్యామోహంతో పుప్పాల కోటేశ్వరరావు అసోసియేషన్‌కు సంబంధం లేని కొందరిని కలుపుకొని, తానే అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారని ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అవ్వారు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి జి.శంకర్ రెడ్డి, గౌరవ సలహాదారులు జి.శంకర్ రెడ్డిలు ఆరోపించారు. ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం సాయంత్రం నవులూరు రైల్వే గేటు వద్ద విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ 30వ తేదీ అసోసి యేషన్‌కు గౌరవాధ్యక్షు లుగా పనిచేసిన మంచా విజయ మోహనరావు, వీసం వెంకటేశ్వరరావు తదితరుల సమక్షంలో మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అవ్వారు కృష్ణారావు అధ్యక్షుడిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు. మాజీ అధ్యక్షుడు పుప్పాల కోటేశ్వరరావు మరికొందరు సభ్యులతో ఓ వర్గంగా ఏర్పడి తుదిశ్వాస విడిచే వరకు తానే అధ్యక్షుడిగా కొనసాగాలన్న ఆలోచనతో ఈ నెల 8వ తేదీన అసోసియేషన్ కు అధ్యక్షుడిగా చెప్పుకుంటూ, మరో కార్యవర్గాన్ని అక్రమంగా ప్రకటించు కు న్నారని తెలిపారు. అసోసియేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా పుప్పాల కోటేశ్వరరావు అనైతిక చర్యలకు పాల్పడినందున, దీనిని ఖండిస్తూ, ఆయ నతో పాటు పెద్దిరాజు, బాల మోహన్ రావు, నరసింహమూర్తిలను అసోసియేషన్ నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి పూర్ణచంద్రరావు, చంద్రకవి దుర్గారావు, సహాయ కార్యదర్శులు జంజనం వెంకట సాంబశివరావు(జేఎస్ఆర్), బాణాల నాగేశ్వరరావు, కోశాధికారి నేరెళ్ల లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులు కుక్కమల్ల ప్రభాకర్, పాల్గొన్నారు.

మాలల హక్కుల పరిరక్షణ సమితి ధ్యేయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మాలల హక్కుల పరిరక్షణే మాలల హక్కుల పరిరక్షణ సమితి ధ్యేయమని మాలల హక్కుల పరిరక్షణ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు బుస్సా రత్న ప్రసాద్ అన్నారు. మాలల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గుంటూరులో మాలల హక్కుల పరిరక్షణ సదస్సు బుస్సా రత్న ప్రసాద్ అధ్యక్షతన గురువారం జరిగింది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాలల పట్ల అనుసరిస్తున్న ట్టు వివక్షపూరిత విధానాలను సదస్సు ముక్తకంఠంతో ఖండించింది. అశాస్త్రీయమైన వర్గీకరణ ద్వారా, నూతన రోస్టర్ సిస్టం ద్వారా మాలలకు విద్యా ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగంలో ప్రమోషన్లు లేకుండా చేయటం, వందలాదిమంది అధికారులకు వైసీపీ పార్టీ బురద జల్లి పోస్టింగులు ఇవ్వకుండాను, ఇచ్చినా ప్రాధాన్యత లేని పోస్టులు ఇవ్వడం లాంటి చర్యల ద్వారా కూటమి ప్రభుత్వం మాల కులం పై చేస్తున్న ఏకపక్ష దాడిగా గర్హించింది. యూనివర్సిటీలలో 75శాతం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో పాటు ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు కూడా జరుపకపోవడం, పిపిపి విధానంలో మెడికల్ కాలేజీ లను తమ వర్గీయులకు కట్టబెట్టడం ద్వారా మాలలకే కాక బడుగు వర్గాలందరికీ ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను హరించి వేయడాన్ని నిరసిస్తూ మాలలతో పాటు బడుగు వర్గాలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సదస్సులో మాలల హక్కుల బలోపేతం, సామాజిక-ఆర్థిక పురోగతి, విద్య-ఉద్యోగ అవకాశాలు, కొత్త తరం మాల యువత శిక్షణ, మరియు సంఘ ఏకతపై విస్తృత చర్చలు జరిగాయి. సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా పలు అంశాలను తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాలో మాల సమాజ అభ్యున్నతికి శ్రమిస్తున్న అన్ని సంస్థలు, సంఘాల ముఖ్య నాయకులు, సామాజిక కార్యకర్తలు, రిటైర్డు మాల ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చీకటి పాలన

- అపహాస్యం పాలవుతున్న ప్రజాస్వామ్యం
- ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మాజీ మంత్రి మెరుగు నాగార్జున

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చీకటి పాలన నడుస్తుందని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏ కార్యక్రమం చేపట్టినా పోలీసులతో అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ప్రశ్నించే వారందరినీ అరెస్టు చేసుకుంటూ పోతే జైళ్ళు చాలవన్న వాస్తవాన్ని గుర్తెరిగి మసలుకోవాలని హితవుపలికారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోనున్న నేపథ్యంలో గుంటూరు పోలీసులు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డికి నోటీసు జారీ చేశారు. మాచర్లలో 144సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉన్న కారణంగా మాచర్ల వెళ్ళరాదంటూ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే చంద్రమౌళినగర్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఇంటికి పోలీసులు చేరుకున్నారన్న వార్త తెలుసుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలోనే అనేక అక్రమ అరెస్టులు జరిగాయని తెలిపారు. విద్యార్థి సమస్యలపై మాట్లాడిన పానుగంటి చైతన్యను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, జైలుకు పంపుతున్నారు.. ఆఖరికి ప్రజా సమస్యలపై మాట్లాడిన ప్రజాప్రతినిధులను కూడా జైల్లో పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కోర్టులో సరెండర్ అవుతున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడం నేరమా...? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయాలని, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాటాడుతూ కూటమి పాలనలోని రాష్ట్ర చరిత్రలో గల చీకటి రోజుల్లో ఇదొకటని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడుపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యులు మందపాటి శేషగిరిరావు, నాయకులు షేక్ మస్తాన్‌వలి, పోలూరి వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, బందా రవీంద్ర నాథ్, బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, పడాల సుబ్బారెడ్డి, దూపాటి వంశీ, పాపతోటి అంబేద్కర్, బోడపాటి కిషోర్, మార్కెట్ బాబు, పాల్గొన్నారు.

నిర్మల ఫార్మసీ విద్యార్థుల విజయం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఈ నెల 8-10 తేదీల్లో జరిగిన ఇంటర్ కాలేజియేట్ యూత్ ఫెస్టివల్- 2025లో నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు మెరిశారు. కోలాజ్‌లో కె.జేష్మా రెండో బహుమతి, రంగోలిలో కె.అక్షయా దుర్గా రెండో బహుమతి, స్పాట్ పెయింటింగ్‌లో షేక్ తమన్నా మూడో బహుమతి సాధించారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ రెవ. సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.లక్ష్మయ్య, ఫ్యాకల్టీ మెంబర్ బి.అలేఖ్య అభినందించారు.

సెమీ క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి గాంధీచౌక్ ఎల్ వై ఆర్ కాంప్లెక్స్ స్తుతి సువార్త ప్రార్థన మందిరము నందు గురువారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు ఘనంగా జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో సంఘ యవ్వనస్తులు ప్రత్యేకమైన క్రిస్మస్ పండుగ ప్రపంచ పండుగని కులాలకు మతాలకు అతీతంగా అందరు జరుపుకునే పండుగ క్రిస్మస్ అని ఈ పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని మనసారా కోరుతున్నానని తెలియజేశారు. దైవ సేవకులు అందరూ కలసి క్రిస్మస్ ట్రీ ఆవిష్కరించి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. వచ్చన వారందరికీ లీలా, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పాస్టర్ మల్లవరపు బాబూరావు, బోయాజు, ఝాన్సీరాణి, కిషోర్, సంఘస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

14న సోమేపల్లి పురస్కారాల ప్రధానం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జాతీయస్థాయి చిన్న కథల పోటీలలో విజేతలైన వారికి 16వ సోమేపల్లి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవ సభ ఈ నెల 14వ తేదిన 'రమ్యభారతి' ఆధ్వర్యంలో గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో గల అన్నమయ్య గ్రంథాలయ మీటింగ్ హాల్‌లో జరుగనుందని పురస్కార కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రముఖ సాహితీవేత్త వేముల హజరత్తయ్యగుప్త అధ్యక్షతన జరిగే ఈ సభలో ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకా డమీ ఛైర్మన్ ఆర్‌డీ విల్సన్ ముఖ్యఅతిథిగా, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు చిల్లర భవానీదేవి, ప్రముఖ రచయిత శ్రీకంఠస్ఫూర్తి, శ్రీ వెంటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య ఆత్మీయ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

పురస్కార విజేతలు వీరే: ప్రథమ స్థాయి పురస్కార విజేత శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు), ద్వితీయ జి.రంగబాబు(అనకాపల్లి), తృతీయ జీఎస్‌కే కరీముల్లా(నరసరావుపేట), ప్రత్యేక బహుమతులు ముగ్గురికి నరసింహమూర్తి ఎం.వెంకటేశ్వర రావు (హైదరాబాద్ విజేతలు.

CHANGE OF NAME

I, **MOHANA RAO** (Old Name), S/o. **KOTA BRAHMAIAH**, Resident of Door No. 81-7-682, Nallacheruvu 6/2 Lane, Guntur, Guntur District, Andhra Pradesh - 522003. I have changed my name as **KOTA VENKATA MOHAN RAO** (New Name) S/o. **KOTA BRAHMAIAH**. Hereafter my name is known as **KOTA VENKATA MOHAN RAO** (New Name) S/o. **KOTA BRAHMAIAH**.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న ఒకరికి వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసీ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక టీడీపీ నాయకులతో కలసి టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి దారా దాసు, టీడీపీ నాయకులు బాధితునికి అంద జేశారు. గురువారం 3వ వార్డుకి చెందిన షేక్ షాకిరాకి రూ.1.70 లక్షలు ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మేకా పుల్లారెడ్డి, అద్దంకి మురళి, షేక్ నాగుల్ మీరా, షేక్ మస్తాన్ వలి, కేళి వెంకటేశ్వరరావు, మండవ గోపాలరావు, పుల్లేపు భాస్కరరావు, షేక్ సలాం పాల్గొన్నారు.

25 కేజీల బియ్యం అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆదేశాలతో జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, వెంకటేశ్వరరావు ఆర్థిక సహకారంతో రెండు రోజుల క్రితం తాడేపల్లి కొత్తూరు ప్యారి కంపెనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోయిన కత్తి మైనర్ బాబు కుటుంబానికి గురువారం జనసేన పార్టీ నాయకులు చేయూతనందిం చారు. అంబటి తిరుపతిరావు, వెంకటేశ్వరరావులు రూ.4 వేలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం అంద చేశారు. అంబటి తిరుపతిరావు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చల్ల వెంకటేశ్వరరావు, శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NAGAVENKATA NALINI A** (Old Name), W/o. **KOPPULA MAHESH**, Resident of Door No.8-3-259/A, Butchaiah Thota, 6th Line, Guntur, Guntur District, Andhra Pradesh - 522001. I have changed my name as **KOPPULA NALINI** (New Name) W/o. **KOPPULA MAHESH**. Hereafter my name is known as **KOPPULA NALINI** (New Name) W/o. **KOPPULA MAHESH**.

టెండరు ప్రకటన

గుంటూరుజిల్లా,పొన్నూరు(మం), చింతలపూడి గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన సామాన్లు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయములో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది.**18-12-2025** మధ్యాహ్నం గం॥**2-00**ల వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం గం॥**3-30**ని॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు షెడ్యూలులో తెలిపిన ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏకారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యాలయము పనివేళల యందు సంప్రదించవచ్చును.

ప.నెం.	సప్లయిచేయవలసిన సామాను వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	2025-2026 సం॥నకు ఎలక్ట్రికల్ సామానులు సరఫరాచేయుట	200
2.	2025-2026 సం॥నకు చేతిపంపు సామానులు సరఫరాచేయుట	200
3.	2025-2026 సం॥నకు PWS సామానులు సరఫరాచేయుట	200
4.	2025-2026 సం॥నకు PH సామానులు సరఫరాచేయుట	200
5.	2025-2026 సం॥నకు స్టేషనరీ సామానులు సరఫరాచేయుట	200

తేది : 12-12-2025
ప్రదేశము : చింతలపూడి

(సం॥) వి. నిరంజన్ కుమార్
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, చింతలపూడి

వైఎస్ ఎంపీపీగా అనురాధ ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండల వైస్ ఎంపీపీగా అమర్లపూడి అనురాధ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయ కమిటీ హాల్లో డ్వామా పీడీ మండల ప్రత్యేక అధికారి, ఎన్నికల ప్రొసైడింగ్ అధికారి వి.శంకర్ ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు మండలంలో ఖాళీగా ఉన్న వైస్ ఎంపీపీ పదవికి గురువారం ఎన్నికలు నిర్వహించారు. మండలంలో 18 మంది ఎంపీటీసీలు ఉన్నారు. ఇందులో టీడీపీకి రెండు, జనసేనకు ఒకటి ఎంపీటీసీలు ఉన్నారు. 15 మంది ఎంపీటీసీల్లో ఒకరు గొల్లపాలెం ఎంపీటీసీ గుమ్మడి చంద్రం అకస్మికంగా గుండెపోటుతో మరణించారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన ఎంపీటీసీలు హాజరుకాకపోవటంతో 14 మంది వైసీపీ ఎంపీటీసీలు బలపరిచిన వేములూరిపాడు గ్రామానికి చెందిన అమీనాబాద్ గ్రామం వైసీపీ ఎంపీటీసీ-2 అనురాధను మండల ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన అనురాధకు మండల ఉపాధ్యక్షురాలుగా ఎన్నికల అధికారి శంకర్ డిక్లరేషన్ ధ్రువ పత్రాన్ని అందజేసి అభినందించారు.వైస్ ఎంపీపీ పదవికి తాను ఎంపిక కావడానికి కృషి చేసిన మండల వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎన్నికల అధికారు లకు అనురాధ కృతజ్ఞతలు చెప్పారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారుల సహకార ంతో నిత్యం అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని వైస్ ఎంపీపీ అనురాధ హామీ ఇచ్చారు. అనురాధ ఎంపిక పట్ల మండల ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షహేల నర్గీస్, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ జె.ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకటేశ్వరరావు, విష్ణువర్ధన్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర ప్రగతి సూచికలు అభివృద్ధి దిశగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - పల్నాడు జిల్లా : స్వర్ణాంధ్ర ప్రగతి సూచికల పై జిల్లా అధికారులు, సాంకేతిక సిబ్బందికి ప్రణాళికా శాఖ సంచాలకులు శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రంగాలలో మెరుగైన పాలన మరియు అభివృద్ధిని పర్యవేక్షించడానికి కీలక పనితీరు సూచికలు ఉపయోగిస్తుంది. ఈ సూచికలు ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి, స్వర్ణాంధ్ర 2047 వంటి లక్ష్యాలను సాధించడానికి మార్గనిర్దేశం చేస్తాయన్నారు. ప్రధాన పనితీరు సూచికలకు సంబంధించిన సమాచారం పర్యవేక్షణకు 200 పైగా ప్రభుత్వ విభాగాలు, అర్బన్ లోకల్ బాడీస్ కోసం పనితీరు సూచికలను ప్రభుత్వం గుర్తించిందని, వీటిని ముఖ్యమంత్రి ఇతర ఉన్నతాధికారులు నెలవారీ, త్రైమాసిక మరియు వార్షిక ప్రాతిపదికన సమీక్షిస్తారని జిల్లా కలెక్టరు తెలిపారు. పనితీరు కొలమానాలను పర్యవేక్షించడానికి స్వర్ణాంధ్ర 2047 కీలక పనితీరు సూచికల పోర్టల్ ద్వారా జిల్లా మరియు మండలాలోని వివిధ రంగాలలో పురోగతిని పర్యవేక్షించడము, విశ్లేషించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రణాళిక విభాగం సంచాలకులు ఆర్.రాంబాబు అధికారులతో మాట్లాడుతూ గ్రేడింగ్ వ్యవస్థ లక్ష్యాలను 100 శాతం సాధించిన మిషన్లు,విభాగాలకు అద్భుతంగా పనిచేసినవారికి ఎ ప్లస్ ముందు వరుసలో ఉన్నవారికి ఎ, ఇలా బి, సీ గ్రేడ్ ఇవ్వబడుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాల పురోగతిని పర్యవేక్షించడానికి ఈ కీలక పనితీరు సూచికలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అర్థగణాంక అధికారి పి.మాలతీ దేవి, జిల్లా అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

మాతృ మరణాలను నిరోధించండి ...

జిల్లాలో కాన్పు, తదనంతర మాతృ మరణాలను నిరోధించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వైద్య అధికారులను ఆదేశించారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి మాతృ మరణాల పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీలపై క్షేత్ర స్థాయిలో సిబ్బంది ముందుగానే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. రక్తంలో హీమో గ్లోబిన్ స్థాయిలు, గర్భిణీల ఆరోగ్య,ఆదాయ స్థితిగతులను బట్టి హై రిస్క్ ప్రెగ్నెన్సీలను గుర్తించాలన్నారు. జిల్లాలో చోటు చేసుకున్న ఐదు మాతృ మరణాలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరారు. బాధితుల కుటుంబీకుల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో రవి, ఇండియన్ మెడికల్ అసోసియేషనన్ ప్రతినిధి గౌతమి, డీసీహెచ్ఎస్ ప్రసూన, డీఐవో రాంబాబు, డిఎల్ఓ మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు

విశాలాంధ్ర బ్యూరో - పల్నాడు జిల్లా : కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి నిధు లు కేటాయించాలని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కోరారు.మంత్రి ఆనం రామనారా యణ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు తాడేపల్లిలోని కార్యాలయంలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామివారి దేవస్థానంలో రానున్న ఫిబ్రవరి లో జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ.1.80 కోట్లు, అలాగే 2025 మహాశివరాత్రి ఉత్సవాలకు రూ.30 లక్షలు కలిపి మొత్తం రూ.2.10 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గంలోని ఇతర పురాతన దేవాలయాల అభివృద్ధి, జీర్ణోద్ధరణ, రోజువారీ దీప ధూప నైవేద్యాల నిర్వహణకు రూ. 8 కోట్లు కూడా నిధులు కేటాయించాలని కోరారు. ఈ అభ్యర్థనలకు సానుకూ లంగా స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కోటప్పకొండ మహాశివ రాత్రి ఉత్సవాలతో పాటు ఎమ్మెల్యే ప్రతిపాదించిన దేవాలయాలకు తప్పనిసరిగా నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే త్వరలో నరసరావుపేట నియోజకవర్గంలోని కోటప్పకొండ దేవాలయాన్ని దర్శించుకుంటానన్నారు. ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజాదర్బార్‌కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవిని కలసి సమస్యలు వివరించవచ్చని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: పేదలు, కార్మికులు, రైతుల పక్షాన అహర్నిశలు పోరాటాలు చేస్తున్న సీపీఐ పార్టీ ఆవిర్భవించి నూరేళ్లయిన సందర్భంగా నరసరావుపేట పట్టణంలో జరుగుతున్న శత వార్షికోత్సవ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి కూరగాయల మార్కెట్ సెంటర్లో గురువారం చిరు వ్యాపారులు, పార్టీ శ్రేణులు నిర్వహించిన సీపీఐ జెండా ఆవిష్కరణలో కాసారాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై డిసెం బర్ 26 నాటికి వందేళ్లు పూర్తి చేసు కుంటుంద న్నారు. నూరేళ్లలో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎన్నెన్నో ప్రజా సమస్యలు పరిష్కారం చేసిన పార్టీ సీపీఐ అని అన్నారు. భూమికోసం భుక్తి కోసం ప్రజల విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని పోరాటాలు కొనసాగించిందని, తెలంగాణ సాయుధ పోరాటం కేరళలో రైతాంగ పోరాటం నడిపినట్టు పార్టీ సీపీఐ అని అన్నారు. పట్టణంలో ఓవర్ బ్రిడ్జి కింద చిరు వ్యాపారులు షాపులు పెట్టుకునేందుకు సీపీఐ పార్టీ పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. సీపీఐ ఏరియా కార్య దర్శి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ నరస రావుపేట నియోజకవర్గంలో అనేక భూ పోరా టాలు అనేక కాలనీలను నిర్మాణాలు చేసిన పార్టీ అని అన్నారు. నాగార్జునసాగర్ కోసం ఎన్నో పోరా టాలు నిర్వహించిందని రైతాంగ కార్మిక కర్షక మహిళా విద్యార్థి యువజన సంఘం ఏర్పాటు చేసి వాళ్ళ హక్కుల కోసం నిలబడిన పార్టీ సీపీఐ అన్నారు. డిసెంబర్ 22 నియోజకవర్గ శతవార్షి కోత్సవ సభ జరుగుతుందని ఈ సభలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొని జయ ప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, చిట్యాల శ్రీనివాసరెడ్డి, రాజు, మొలక లూరి మస్తాను, మౌలాలి, అరగుండు పాల్గొన్నారు.

జీఆర్సీఆర్ కే శ్రీచైతన్య పాఠశాలలో క్రీడా సంబరం

విశాలాంధ్ర- పెదకూరపాడు: పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాల రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్, షటిల్ బాడ్మింటన్ క్రీడా ఎంపిక పోటీలు రెండో రోజు గురువారం ఉత్సాహంగా సాగుతున్నాయి. మందడి శివరామ కాళిబాబు, రాయపూడి పాపయ్య-వెంకట సుబ్బమ్మ, తుమూలూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో డే అండ్ నైట్ కబడ్డీ క్రీడలో మొత్తం 52 జట్లు పాల్గొని నువ్వా నేనా అన్నట్లు ప్రదర్శన చేస్తున్నాయి. వాలీబాల్ క్రీడలో మొత్తం 20 టీమ్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. శుక్రవారం షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయని సాయంత్రం బహుమతి ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెట్ గుత్తా కవిత, రాములు తెలిపారు. కూటమి నేతలు అర్తిమళ్ల రమేష్, బెల్లంకొండ రాంగోపాలరావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబు, మద్దినేని సత్యం, అంద్ర ప్రసాద్, ముంతాజ్, గల్లా శివ, గంగినేని చిన్న, దాసరి రాంబాబులు క్రీడా జట్లను పరిచయం చేసుకుని క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని క్రీడా వికాసం కోసం తమ కూటమీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పాటశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

కోటి సంతకాల స్పందన సున్నా!

విశాలాంధ్ర- కారంపూడి: పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్ వైసీపీ నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కారంపూడి ప్రజలు ఈ కార్యక్రమానికి ఎలాంటి స్పందన చూపలేదని, వాస్తవానికి ఇది ఒక ప్రచార డ్రామా తప్ప మరేమీ కాదని ఆయన అన్నారు. అర్ధరాత్రి వేళ, ప్రజలు ఇళ్లలో లేని సమయంలో వెళ్లి సంతకాలు సేకరించడం ప్రజాభిప్రాయం కాదని ఆయన ఎద్దేవా చేశారు. ఇలా సేకరించినవీ సంతకాలేనా? అని ప్రశ్నించారు. ప్రజలు అటువంటి కార్యక్రమాలకు విలువ ఇవ్వకపోవడం వల్లే స్పందన సున్నాగా మిగిలిందని స్పష్టం చేశారు.మండల అభివృద్ధి విషయానికి వస్తే, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు అమలయ్యాయని సురేష్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, సొసైటీ చైర్మన్ నాగరపు రాముడు, సర్పంచ్ బాలు నాయక్, ఆశం నరసింహారెడ్డి పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ సాఫ్ట్ బాల్ సీనియర్ గర్ల్స్ టీం కు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ కోచింగ్ క్యాంప్ గురువారం తో ముగిసింది.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు బియ్యం సుభానీ మాట్లాడుతూ నేషనల్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ కు రాష్ట్రంలో 26 జిల్లాల నుంచి ఎంపికైన క్రీడాకారులకు పది రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ నెల 15నుండి పశ్చిమ బెంగాల్ లో జరిగే నేషనల్ సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ లో రాష్ట్రం తరపున ఆడి మంచి పేరు సంపాదించాలని అన్నారు.అనంతరం సాఫ్ట్ బాల్ కోచింగ్ క్యాంప్ లో శిక్షణ పొందిన క్రీడాకారులకు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు గెల్లి కృష్ణారెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.అదే విధంగా స్కూల్ గ్రౌండ్ మరమ్మత్తుల నిమిత్తం గ్రామ పెద్దలు, సొసైటీ మాజీ ఛైర్మన్ పమ్మి గురవారెడ్డి, పూర్వ విద్యార్థి చపారపు సంజీవరెడ్డి ఇరువురు కలిసి రూ. 5వేలు, మరోక పూర్వ విద్యార్థి కోడూరి అమరనాథ్ రూ. 5,250 లు ఆర్థిక సహాయం అందజేశారు.వారికి ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎన్.రామకృష్ణారెడ్డి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ యిట్టె ఏడుకొండలు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు పిడెం హుస్సేన్,పంబా వెంకట్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రెంట చింతల: ఇండియా పోస్ట్ వారి అదీనంలో నడుస్తున్న ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దొప్పలపూడి మేరీకనకం కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సందు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వారు తక్కువ ప్రీమియంకి అందిస్తున్న15 లక్షల ప్రమాద బీమా పాలసీని తీసుకుని మాట్లా డుతూ ప్రమాదమనేది ఎప్పుడు, ఎక్కడ, ఎలా జరుగు తుందో తెలియధని కావున ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా,ఆరోగ్య బీమా తీసుకోవడం వలన కుటుం బానికి కొంత మేరకు ఆర్థిక భరోసా కలిగిం చిన వారవుతారన్నారు. తమ కార్యాలయ సిబ్బందిని కూడా ప్రమాద బీమా, ఆరోగ్య బీమా తీసుకోవాలని సూచించారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వారి బ్యాంకింగ్ సువిధ కేంద్రం ఏజెంట్ పేరం చెన్నారెడ్డి, తహసీల్దార్ కి, డిప్యూటీ తహసీల్దార్ గుంటి వెంకట రమణకి పాలసీ బాండ్‌లను అందజేశారు.

మిరపలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర- దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పుల, ముటుకూరు గ్రామంలో గురువారం మిరప లో సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వి సైదా నాయక్ సైంటిస్ట్ అండ్ హెడ్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ , జంగమహేశ్వరపురం, గురజాల నుండి హాజరై మిరపలో రసం పీల్చే పురుగులైన నల్ల తామర పురుగు, తెల్ల దోమ, నల్లి, పేను బంక నివారణ చేసుకోవాలని తెలిపారు. నల్ల తామర పురుగు తల్లి, పిల్ల పురుగులు ఆకు ఆడుగు భాగాన గుంపులుగా చేరి రసం పీల్చి నష్టాన్ని కలుగుచేస్తాయని తెలిపారు. దీని వల్ల ఆకులపై బొబ్బలు ఏర్పడి ఆకు అంచులు పైకి ముడుచుకు పోతాయని, ఇందువల్ల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లేత ఆకులు ఎదగక, చిన్నవిగా అవటం, మొక్కలు గిడసబారటం తదితర లక్షణాలు ఉంటాయని వెల్లడించారు. పురుగుల నివారణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అసిస్టెంట్ లక్ష్మీ, అబ్దుల్లా, దివాకర్ కోటయ్య, పార్థు,మాచర్ల ఉద్యాన అధికారి వై మోహన్,రైతులు పాల్గొన్నారు.

జై దేవ్ బ్రాండ్స్ నూతన షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్ లో నూతనంగా జై దేవ్ బ్రాండ్స్ నూతన షోరూమ్ ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు మాట్లాడుతూ. వినుకొండ పట్టణానికి ఇటువంటి మల్టీ బ్రాండెడ్ షోరూమ్ రావడం చాలా సంతోషకరమని, జై దేవ్ బ్రాండ్స్ యువ వ్యాపారవేత్త కాసుల రవీంద్ర కి శుభాకాంక్షలు తెలిపారు. రెడీమెడ్ వస్త్రాలు నాణ్యత తో అందజేస్తున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా కాసుల రవీంద్ర మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ ప్రజలకు అందరికీ నాణ్యమైన వస్త్రాలు, సరసమైన ధరలకే అందజేసే ఉద్దేశంతో ఈ షాపును ప్రారంభించడం జరిగిందన్నారు. గత 20 సంవత్సరాలుగా మమ్మల్ని ఆదరిస్తున్న ఖాతాదారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఈ నూతన షోరూమ్ ని కూడా అందరూ తప్పకుండా ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-దాచేపల్లి : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా (హెచ్ఆర్సీఐ) ఆధ్వర్యంలో గురువారం కేసానపల్లి లోని శ్రీ భగవాన్ కాశీనాయన ఆశ్రమంలో వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు మందులతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంత నరసింహారావు, తిరుమలవరపు సైదారావు, మువ్వల వెంకట మనోజ్, కొఠారి సురేష్, కోటా మధు, బొజ్జా ఆదినారాయణ, మాదాపూర్ సునీల్, హరిదాసు బాలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం పిల్లలకు ఖురాన్ విద్యా బోధన

విశాలాంధ్ర - దాచేపల్లి : రహమానియా మశీదు పరిధిలోని ముస్లిం సోదరుల కుటుంబాల్లో పిల్లలు ఖురాన్ విద్యను అభ్యసి స్తున్నారు. ఆ మశీదు ఇమాం మౌలానా అబ్దుల్ ఖాదిర్ (ఉపా ధ్యాయుడు) ఆధ్వర్యంలోని ఈ పాఠశాలలో ఐదేళ్ళ నుంచి విద్యాభ్యాసం జరుగుతోంది. 12 సంవత్సరాల లోపు పిల్లలకు ఉదయం, సాయంత్రం రెండు పూటలా కూడా అయన చదువు చెప్తున్నారు. 50 మందికి పైగా విద్యార్థులు ఫార్సీ, ఉర్దూ, అరబ్బీ, ఖురాన్ విద్యను అభ్యసిస్తున్నారు. వారిలో జూలకంటి మొహమ్మద్ హుస్సేన్ కుమారుడు మొహమ్మద్ జునేద్ నాలుగేళ్ళ ఖురాన్ షరీఫ్ కోర్సులో తాజాగా ప్రవేశం పొందాడు. ఈ సఽదర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పలువురు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డి కోర్టు హాజరు

14 రోజులు రిమాండ్

విశాలాంధ్ర- మాచర్ల : వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో ముద్దాయిలైన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి సుప్రీం కోర్ట్ బెయిల్ రద్దు చేయడంతో గురువారం బాచర్ల కోర్టులో హాజర య్యారు. ఈ మేరకు విచారణాంరం అదరపు జూనియర్ సివిల్ జడ్జి పి ప్రశాంత్ 14 రోజులు నెల్లూరు జైలుకు రిమాండ్ విధించారు.ఉదయం 7 గంటల నుండే పిన్నెల్లి సోదరులను కలిసేందుకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు కలిశారు. అనంతరం 11 గంటల నుండి కోర్టుకు హాజరు కాగా నెహ్రూ నగర్ నెహ్రూ నగర్ పీహెచ్ సి లో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అక్రమ కేసులు పెట్టడం మారిందన్నారు. జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులకు సంబంధలేదన్నారు. తెదేపా నాయకులే ఆధిపత్యం కోసం జరిగిన హత్యలని సాక్షాత్తు నాటి ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడిన మాటలను వారు గుర్తు చేశారు. ప్రజలంతా వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పిన్నెల్లి సోదరుల అరెస్టు నేపథ్యంలో పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుగానే పట్టణంలోకి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రాకుండా 144 పోలీస్ 30 యాక్ట్‌ను అమలు చేశారు.

కరాటే లో బంగారు పతకం



విశాలాంధ్ర - రెంటచింతల: రెంటచింతలకు చెందిన గొంటు లక్ష్మీ రోహితారెడ్డి కరాటేలో బంగారు పతకం సాధించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం కైవసం చేసుకుంది. త్వరలో దుబాయ్ లో జరగనున్న ప్రపంచ యూత్ లీగ్ పోటీలకు అర్హత సాధించినట్లు కోచ్ నవీన్ కుమార్ గౌడ్ తెలిపారు. టీడీపీ నేతలు గొంటు రవికిరణ్ రెడ్డి,గొంటు సుమంత్ రెడ్డి, గొంటు ఆదిరెడ్డి, చిన్నారిని అభినందించారు. రోహితా హైదరాబాదులో 8వ తరగతి చదువుతుంది.

వీఆర్ఎ ప్రసాద్ కన్నుమూత



విశాలాంధ్ర-కారంపూడి: కారంపూడి మేజర్ పంచాయతీ పరిధిలో ప్రభుత్వానికి, ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా వీఆర్ఎగా అశేషమైన సేవలు అందించిన అంతరగడ్డ ప్రసాద్ గురువారం అకస్మాత్తుగా అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఆయన మృతితో మండల ప్రజలు, పంచా యతీ సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన సేవా కాలమంతా ప్రజ లకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో సమర్థ వంతంగా అమలు చేయడంలో ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. గ్రామస్థుల అశయాలను అధికారులు వరకు చేర్చడంలో ఆయన చూపిన కృషి స్థానికుల మన్ననలు పొందింది.ఆయన మృతిపైస్థానిక ప్రజాప్రతినిధులుసంతాపం తెలియజేశారు.

విశాలాంధ్ర

పల్నాడు జిల్లా

ఎస్టీయూ వార్షిక కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వార్షిక కౌన్సిల్ సమావేశాలు ఈనెల 13, 14 వ తేదీల్లో కడప పట్టణంలోని జిల్లా పరిషత్ హాల్లో జరుగుతాయని రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ 79వ రాష్ట్ర వార్షి కోత్సవ సమావేశాలు కడపలో జరుగుతున్నందున పల్నాడు జిల్లాలోని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. పాఠశాలల పరిరక్షణపై విద్యా సదస్సు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ విద్యాసదస్సుకు రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎస్టీయూ మాజీ శాసన మండలి సభ్యులు కత్తి నర్సింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్, ఎం రఘునాథరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. 79 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యమ ప్రస్థానం కలిగిన ఏకైక సంఘం ఎస్టీయూ అని, ఈ వార్షికోత్సవ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పాఠశాలల పరిరక్షణకై చేపట్టాల్సిన చర్యలు, ఉద్యమ కార్యాచరణ రూపకల్పన, సంఘ నిర్మాణం విధివిధానాల అమలు గురించి చర్చించడం జరుగుతుందని, అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, వడ్లన జయప్రకాష్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, ప్రధాన కార్యదర్శి వడితే రమణ నాయక్, నాదెండ్ల మండల అధ్యక్షులు షేక్ మాక్బుల్ బాషా. ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, యడ్లపాడు అధ్యక్షులు జి కోటేశ్వరరావు, కార్యదర్శి సతీష్ కుమార్, బొంత. రవి, జె. విజయ్ కుమార్, యం శారదా, మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బాస్కెట్ బాల్ పురుషుల జట్టుకు ఎంపిక

విశాలాంధ్ర-ఈపూరు: ప్రపతి ఒక్క విద్యార్థి జీవితాన్ని ఉన్నతంగాతీర్చిదిద్దుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నందు బిపిఈడి, ఎంపీఈడి ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎం. ఏసుపాదం, ఎస్.నరేంద్ర, ఎస్.రవితేజ, కే.భాను ప్రకాష్‌లు ఆచార్య నాగార్జున యూని వర్సిటీ బాస్కెట్ బాల్ పురుషుల జట్టుకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని అలాగే ఈనెల 8,9 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాలల పురుషుల విభాగం బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొని విజయం సాధించి ఈనెల 24వ తేదీ నుండి 28 వరకు చెన్నైలోని ఎస్ఆర్ ఎంఐఎస్టి యూనివర్సిటీ నందు జరిగే దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు గురువారం తెలిపారు. విద్యార్థులు సాధించిన ప్రగతి పదికాలాల పాటు వారి ఔన్నత్యాన్ని పెంపొందించేలా చేస్తాయని అనేక మంది క్రీడాకారులకు ధనలక్ష్మి వ్యాయామ కళాశాల నిలయంగా మారిందని వివరించారు.

ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన "ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్"

విశాలాంధ్ర - నరసరావుపేట: స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో పల్నాడు జిల్లాలోనే మొట్ట మొదటిసారిగా డిప్లొమా విద్యార్థులకు "ఈశ్వర్ పాలి ఫ్యూషన్ ఫెస్ట్" వేడుకలను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఫెస్ట్ వేడుకలకు ముఖ్య అతిదులుగా జె.ఎన్.టి.యు.కె నరసరావుపేట నుండి మాథమాటిక్స్ హెచ్.ఓ.డి డా క్టర్ కె. కిషోర్ బాబు , అసెండియాన్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఇంజినీరు షేక్. జానీ బాషా విచ్చేసి డిప్లొమా విద్యార్థులకు ఫెస్ట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ ఫెస్ట్ లో భాగంగా ఏర్పాటు చేసిన అన్ని కార్యక్రమాలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోస్టర్ ప్రెజెంటేషన్లు, చెస్ వంటివి విద్యార్థుల యొక్క మేధస్సును పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ డిప్లొమా విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసి, ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సహించడానికే ఈ ఫెస్ట్ ని ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్. కరీం మోహిద్దీన్ , కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు ఈ ఫెస్ట్ లో పాల్గొని వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన టీం లు, విద్యార్థులకు ప్రథమ మరియు ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మీరావలి, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్. నజీమా, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. ప్రవీణ్ , వివిధ కళాశాలల నుండి వచ్చిన డిప్లొమా విధ్యార్థులు, వ్యాయమ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని కాచవరం గ్రామంలో శ్రీ సిమెంట్ యాజమాన్యం సొసైటీ బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. గురువారం గ్రామంలో సుమారు రూ.3 లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. స్థానిక ప్రజల సౌకర్యార్థం శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ఈ ప్లాంట్ ఉపయోగపడు తుందని యాజమాన్యం తెలిపింది. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు క్రీడాపరికరాల కిట్లను శ్రీ సిమెంట్ ప్రతినిధులు అందజేశారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి ఈ పరికరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ సిమెంట్ యాజమాన్య ప్రతినిధులు కె శ్రీనివాసరావు, ఎస్ లక్ష్మీనారాయణ, రహీం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

CHILAKALURIPET MUNICIPALITY

ROC.No : 370/Works/2022/E1 Date : 11-12-2025

E-Procurement Notice

I 1. Number of Works 37 (Recall)
2. Estimate Contract Value : Rs.1,92,54,819/-
3. Name of Work : Laying of CC Road, Construction of CC drains and RCC culverts, Community Halls, Burial ground development and Providing BT Patch Works and Supply and delivery of Trailors in in Chilakaluripet Municipality under 15th BPS, General funds
4. Bid Document Downloading Starting Date : 12-12-2025 11.00 AM
5. Last date and time for receipt of Bids : 19-12-2025 4.00 PM
6. Opening date and time : 19-12-2025 4.30 PM
7. Name and Address of the Office : Sri.P.Srihari Babu, Commissioner, Chilakaluripet Municipality Ph : 08647- 253994. 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

Sd/- Commissioner
Chilakaluripet Municipality

పిన్నమనేని బాబ్జీ మరిన్ని జన్మదినాలు చేసుకోవాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

విశాలాంధ్ర-గుడివాడ : ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీ మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక భాస్కర్ దియేటర్ ఆవరణలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ) జన్మదిన వేడుకలను బాబ్జి యువసేన నాయకుడు పైడిముక్కల వంశీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తోలుత ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బాబ్జీ ఇంటికి వెళ్ళి పుట్టినరోజు శుభకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను బాబ్జీ కట్ చేశారు. అనతరం అభిమానలు అయనను పూలమాలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు. కెడిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగులకు భోజనాలు

విశాలాంధ్ర-గుడివాడ : మానసిక వికలాంగులకు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో భోజనాలు అందజేయడం అభినందనీయమాని స్టేడియం కమిటీ మాజీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ అన్నారు. గురువారం చౌదరి పేటలోని శిరీష రిహాబిలిటేషన్ మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం సెంటర్లోని ప్రత్యేక అవసరతలు కలిగిన చిన్నారులకు పర్వతనేని ఆనంద్ భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ పుట్టినరోజు సందర్బంగా శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో దాతలు పులిపాక రామోహన్ సహకారంతో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొగ్గపరపు తిరపతయ్య, జె.తాతరావు, శిరిష, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కేరీర్ గైడెన్స్ & ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ (కూచిపూడి) ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు విజయీభవ కార్యక్రమం ద్వారా కెరీర్ గైడెన్స్ నిర్వహించి గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో పాఠశాల స్థాయిలో మొదటి రెండు స్థానాలలో మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం, విజయీభవ కరపత్రం, నగదు బహుమతి (మొదటి స్థానం కు మాత్రమే) అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధాన ఆచార్యులు, పామర్రు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ మాజీ అధ్యక్షులు పామర్తి వెంకటనారాయణ విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తుమార్గదర్శకాలపై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమాలను ఆయా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కాసాని అరుణ (నిడుమోలుం), టి.వెంకటరమణి (కాజ), వి సమాధానరావు(కోసూరు) ల అధ్యక్షతనకొనసాగగా మానవతా స్వచ్ఛంద సంస్థ బృందం పిట్టుశ్రీనివాసరావు (చైర్మన్), తాళ్లూరి మోహన్ కుమార్ (కన్వీనర్), మేకా రాణి (ఈసీ ఎడ్యుకేషన్), మాతంగి కిషోర్ (కార్యదర్శి), కాటూరి శ్రీకాంత్ (సహాయ కార్యదర్శి), కార్యవర్గ సభ్యులు మీర్జా హసన్ అలీ, పసుమర్తి నరసింహ ఫణీంద్ర లతోపాటు పలువురు పాల్గొన్నారు.

జెడ్పీ పాఠశాలకు మైకు బహుకరణ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడిశ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ప్రాధోన్నతపాఠశాలకు ఆ పాఠశాలకుప్రధమవిద్యార్థి, నాట్యాచార్యుల ఆరాధ్య దైవమైన శ్రీ సిద్ధేంద్రయోగి మందిర అర్చకులు చింతా శ్రీరామమూర్తి పాఠశాలకు అడిగిన వెంటనే తొమ్మిది వేలరూపాయల విలువగల మైక్ ను గురువారం పాఠశాల యాజమాన్యానికి బహుకరించారు. ఆయనను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరితోపాటుపాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర బృందం,స్కూల్ మానిటరింగ్ కమిటీచైర్మన్.శీలం వెంకటేశ్వరరావు, సభ్యులు అభినందించారు.

బీసీల ఐక్యతతో 34 శాతం రిజర్వేషన్ సాధించుకుందాం

బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకోల్లు

విశాలాంధ్ర-గుడివాడ : వచ్చే ఎన్నికల్లో బిసిలు వివిధ పార్టీలలో ఉన్న ఐక్యతతో బిసిలకు 34శాతం రిజ్వరేషన్ సాధించుకుందామాన్ని ఆంధ్రప్రదేశ్ బిసి చైతన్య సంక్షేమ సంఘం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు వెంకటమల్లేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిసిలుగా కలిసి ఉందాం, పార్టీలుగా విడి, విడిగా ఉన్న సరే రాజ్యాంగం కల్పించిన హక్కులు సాధించుకుందామన్నారు. త్వరలో రాజకీయ పార్టీలకు అతీతంగా గుడివాడ నియోజకవర్గ బిసి ముఖ్య నాయకులుతో సమావేశం నిర్వహించుకనేలా ప్రణళిక సిద్ధం చేస్తునట్లు తెలిపారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో గుడివాడ పురపాలక సంఘం బిసి చైర్మన్‌గా, కౌన్సిలర్లుగా, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులుగా అన్ని పార్టీలు 34 శాతం బిసి రిజర్వేషన్ల ప్రకారం కేటాయింపులు జరిగేలా ముఖ్య రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకొద్దమన్నారు. త్వరలో జరిగే సమావేశంలో నాయకుల అభిప్రాయ సేకరణ అనంతరం, ఐక్య కార్యాచరణకు అదహాక్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.

నాసా ప్రాజెక్ట్స్ కిట్స్ బహూకరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం రామానగరం శ్రీచైతన్య స్కూల్లో నాసా ప్రాజెక్ట్ సిద్ధం చేస్తున్న విద్యార్థులకు నాసా ప్రాజెక్ట్ కిట్లను చంద్ర హాస్పటల్స్ వైద్యులు డాక్టర్ కంఠం రాజు చంద్రశేఖర్ బహూకరించారు. శ్రీసత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. పబ్లిక్ పరీక్షల్లో ఎలా రాణించాలి అనే అంశంపై మాట్లాడిన డాక్టర్ చంద్రశేఖర్ మానవతా విలువలతో కూడిన విద్య ఎల్లప్పుడూ రాణిస్తుందని విద్యార్థులకు తెలిపారు. నేషనల్ స్పేస్ సొసైటీ, గెరార్డ్ కె.ఓనీల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్(ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్) సంవత్సరానికి ఒకసారి డిజైన్ కాంపిటీషన్ వరల్డ్‌వైడ్గా నిర్వహిస్తూ ఉం టారు. 6వ తరగతి నుంచీ 9వ తరగతి వరకు చదువుతున్న శ్రీచైతన్య చల్లపల్లి బ్రాంచ్ విద్యార్థులు పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ డి.సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఆంధ్ర మోటార్స్ ట్రక్కర్స్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : రవాణా శాఖ అధికారులు న్యూ ఆంధ్ర మోటార్స్ ట్రక్కర్స్ అసోసియేషన్ పట్ల శీతకన్ను ప్రదర్శిస్తున్నారని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి జె ఆర్ ఎస్ మహారధి ఆవేదన వ్యక్తం చేశారు. లారీ యజమానులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు కేవలం ఒక సంఘానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ తమ సంఘాన్ని చర్చలకు పిలవకుండా, వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆయన ఆరోపించారు. రవాణా శాఖ అధికారులు, ప్రభుత్వం తమ సంఘాన్నీ గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటుచేసిన న్యూ ఆంధ్ర మోటార్స్ ట్రక్కర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర పి జె ఆర్ ఎస్ మహారధి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం 2026 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ లారీల ఫిట్నెస్ చార్జీల పెంపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల్లో తమ సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం కారణంగా సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామని సమస్యను పరిష్కరించుకుంటే మళ్లీ యజమానులు అందరూ సమావేశమై భవిష్యత్తు నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆయన చెప్పారు. లారీ యజమానుల సమస్యల పట్ల తాము ఎన్నో పోరాటాలు చేస్తున్నామని అయినా ప్రభుత్వం తమ సంఘాన్ని గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల సమయంలో తమ సంఘం ప్రభుత్వానికి అండగా ఉందని ప్రభుత్వం వాహనాలను ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే తాము వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబి శేషగిరి మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులు కేవలం ఒక సంఘానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని తమ సంఘాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. లారీ యజమానులకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు కేవలం ఒక సంఘాన్నీ మాత్రమే చర్చలకు పిలవడం, తమ సంఘం పట్ల శీతకన్ను ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగిన సమయంలో ఏడేళ్ల లోపు శిక్షపడే డ్రైవర్లకు స్టేషన్ బెల్ ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని అయితే పోలీసులు ఎక్కడ ఆ జీవోను అమలు చేయడం లేదని ఆరోపించారు. పోలీసులు లారీ యజమానులు డ్రైవర్ల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి బి వి నరసింహారావు, వ్యవస్థాపకులు చిన బాబు, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ గరికపాటి భాస్కర్ రావు, సభ్యులు వరప్రసాద్ , గంగుల శ్రీనివాస్,సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు

తెలుగు భాష అభ్యున్నతికి కృషి

- అధికార భాషా సంఘం చైర్మన్ పి త్రివిక్రమరావు

విశాలాంధ్ర-విజయవాడ: ప్రపంచం నలుమూలలా తెలుగు భాష అభ్యున్నతికి అధికార భాషా సంఘం సారథిగా, వారధిగా పనిచేస్తుందని మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన చైర్మన్ పి త్రివిక్రమరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం చైర్మన్ గా నియమితులైన పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) గురువారం స్థానిక పున్నమి ఘాట్ లోని హరిత బెర్మ్ పార్క్ సమావేశ మందిరంలో పదవీ బాధ్యతల స్వీకరోత్సవ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం త్రివిక్రమరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చైర్మన్ గా తనను నియమించడం మర్చిపోలేనన్నారు. తెలుగు భాషా సంఘానికి చైర్మన్ గా రావడం అనేటువంటిది కత్తిమీద సాము లాంటిదని, ఎందుకంటే ఇతర భాషల ప్రభావం తెలుగుపై ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు భాషని కాపాడుకుంటూ, తెలుగు భాషను సంరక్షించడంతోపాటు ముఖ్యంగా ప్రభుత్వ యంత్రాంగంలో తెలుగు భాష ఉపయోగాన్ని పెంచడవంటి కార్యక్రమాలపై అందరి సలహాలు సూచనలు తీసుకుని ముందుకు వెళ్లతానన్నారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు పేరుతో అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేయడం అనేది తెలుగు భాష పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. రెండవది అధికార భాషా సంఘాన్ని ప్రజల మధ్యలోకి తీసుకువెళ్లి భాషా ఔన్నత్యాన్ని పెంపొందించగల వ్యక్తిగా, విలువలతో కూడిన సుదీర్ఘ పాత్రికేయ సేవలు అందించిన తివిక్రమరావు (విక్రమ్ పూల) ను అధ్యక్షుడిగా నియమించడం ముఖ్యమంత్రి తీసుకున్న దూరదృష్టికి నిదర్శనమన్నారు. ఉపముఖ్యమంత్రి భాషా సాంస్కృతిక రంగానికి అందిస్తున్న మార్గదర్శకత్వం ప్రేరణగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య, 20 సూత్రాల కార్యక్రమం అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ, మాజీ శాసనమండలి సభ్యులు టీడీ జనార్ధన్, సీనియర్ నాయకులు నన్నపనేని రాజకుమారి, వాసిరెడ్డి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనాల సమావేశం

విశాలాంధ్ర -కంచికచర్ల : రాబోయే రోజుల్లో జరగబోయే హిందూ సమ్మేళనాల కార్యక్రమానికి సంబంధించి కంచికచర్ల మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో హిందూ సంఘాల మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా కంచికచర్ల మండలంలోని గ్రామాల ను మూడు ఉప సంఘం మండలాలు గా ఏర్పాటు చేసుకొని మండలంలోని మూడు గ్రామాల్లో ఈ భారీ హిందూ సమ్మేళన కార్యక్రమాల ను నిర్వహించబోతున్నాము ఈ కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల సంఘ మండలానికి సంబంధించి కంచికచర్ల గ్రామంలో మార్కెట్ యార్డ్ నందు మొదటి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. తరువాత పరిటాల సంఘం మండలానికి సంబంధించి గని ఆత్కూరు కొత్తపేట గ్రామాల మధ్య ఉన్న శివాలయం ఆలయ ప్రాంగణం లో మరో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించబోతున్నారు. మొగులూరు సంఘ మండలానికి సంబంధించి కీసర గ్రామంలో మరో భారీ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు ఈ హైందవ సమ్మేళన కార్యక్రమంలో పీఠాధిపతులు స్వామీజీలు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.ఈ హిందూ సమ్మేళనాల్లో భాగంగా ప్రతి హిందువును కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల ప్రముఖులు హిందూ సంఘాల ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

వంట నిర్వాహకులను తొలగించడం అన్యాయం

రాజకీయ కక్షతోనే మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపు.

విశాలాంధ్ర, మైలవరం : మైలవరం మండలం గణపవరం జడ్పీ హైస్కూల్లో వంట నిర్వాహకులను రాజకీయ కక్షతోనే అన్యాయంగా తొలగించారంటూ, సిఐటి మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో బాధితులు గురువారం ఎంఈఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మైలవరం మండలం గణపవరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం కార్మికులుగా పనిచేస్తున్న కార్మికురాలు గత ఏడాది మరణించడంతో తన కుమారుడు తాత్కాలిక తీర్మానం ద్వారా 2024 ఆగస్టు నుంచి అదే పాఠశాలలో మధ్యాహ్నం భోజనం కార్మికుడిగా పనిచేస్తున్నారుఅని, భార్య సహాయకురాలుగాను శానిటేషన్ వర్కర్ గాను పనిచేస్తుందిఅని,వీళ్ళు అధికార పార్టీకి చెందిన వారు కాదంటూ, గత నెలలక్రితం శానిటేషన్ వర్కర్ గా తొలగాలని ఒత్తిడి చేసి ఆమెతో రిజైన్ లెటర్ రాపిచ్చి ఎస్ఎంసి చైర్మన్, హెచ్ఎం సంతకం పెట్టారన్నారు.అనంతరం గత రెండు రోజులు క్రితం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నుండి కూడా వీరిని తొలగించడం జరిగిందిఅని,రాజకీయ కక్షలతో అక్రమంగా తొలగించారని,ఎన్నో ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికుడిగా విద్యార్థులకు భోజనం వండి పెడుతుంటే, అలాంటి వారిని ఎలాంటి ఆరోపణలు లేకపోయినా అధికార పార్టీ నాయకులు తొలగించటం అన్యాయమన్నారు. గత ఏడాది తల్లి మరణించడంతో,నా భార్యను కూడా చేస్తున్న శానిటేషన్ పని నుండి బెదిరించి తొలగించారని,తిరిగి తనను కూడా అక్రమంగా బెదిరించి ఎస్ఎంసి తీర్మానం చేయటం దారుణమని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లేక చిన్నపాటి ఉద్యోగుల భావించి మధ్యాహ్న భోజన కార్మికులుగా పొట్ట గడుపుకుంటున్న కార్మికులపై రాజకీయ కక్షలకు దిగటం సరైన పద్ధతి కాదని అన్నారు.గత నెలలోనే శానిటేషన్ వర్క్ నుంచి తొలగించటం కాకుండా తిరిగి మూడు రోజుల్లో మధ్యాహ్న భోజనం కార్మికుడిగా కూడా తొలగించి వారి కుటుంబాన్ని రోడ్డును పడేశారని తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని మధ్యాహ్నం భోజనం కార్మికులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ బాలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కోటా సురేష్, ఎస్ ఇసాక్, వెంకటేశ్వరరావు బాధితులు పాల్గొన్నారు.

పరిశోధనలతో బోధన నైపుణ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సాధారణ బోధనకు అదనంగా తమ అంశాల్లో అధ్యాపకులు పరిశీలన, పరిశోధన నిర్వహించడం ద్వారా బోధన నైపుణ్యాలు పెరుగుతాయని ప్రముఖ శాస్త్రవేత్త, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చదరం శివాజీ అన్నారు. కేబీఎన్ కళాశాల రీసెర్చ్ సెల్ ఆధ్వర్యంలో గురువారం అధ్యాపకులకు 'పరిశోధన విధానాలు - ఆధునిక పరిజ్ఞానం' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న శివాజీ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విభాగాల్లో అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కోసం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వివిధ పథకాల ద్వారా ప్రాజెక్ట్ లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పరిశోధనల్లో అత్యాధునిక విధానాలు ఉపయోగించడంతో పాటు సమాజ అనువర్తనాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఇంటర్ డిసిప్లినరీ విధానంలో చేసే అధ్యయనాలు, పరిశోధనలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. డి.ఎస్.టి (డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం) కి ప్రాజెక్ట్ ల కోసం ఏవిధంగా దరఖాస్తు చేసుకోవాలో ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ బోధనతో పాటు సమాజ సమస్యల పట్ల అధ్యయనం, పరిశోధన చేసినప్పుడే అధ్యాపక వృత్తి పరిపూర్ణమవుతుందన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయ ణరావు, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో మానవ రోబో పాత్ర కీలకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మారుతున్న సాంకేతిక ప్రపంచంలో హ్యూమనాయిడ్ రోబోలు పరిశ్రమలు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కీలకంగా మారతాయని ప్రముఖ రోబో విజ్ఞాన శాస్త్రవేత్త, ఎడ్యుబోటిక్స్ బిజినెస్ మేనేజర్ కె.సందీప్ అన్నారు. ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్, భారత ప్రభుత్వ ఎం.హెచ్.ఆర్. డి. ఇన్నోవేషన్ సెల్ సహకారంతో కె బి ఎన్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎ. ఐ. హ్యూమనాయిడ్ రోబో అంశంపై మూడు రోజుల కార్యశాల ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ మాట్లాడుతూ హ్యూమనాయిడ్ రోబోలు మనం పని చేసే విధానాన్ని సులభతరం చేయడంతో పాటు విద్యార్థులలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, రోబోటిక్స్ తదితర రంగాలపై ఆసక్తిని పెంచుతాయన్నారు. విద్యార్థులు రోబోల ప్రోగ్రామింగ్, డిజైన్, సెన్సర్ టెక్నాలజీ, ఏ ఐ ఆల్గోరిథమ్స్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. రోబోటిక్స్ ట్రైనర్ ఎస్. కె రియాజ్ మాట్లాడుతూ రోబోట్‌ల నిర్మాణం, అవి పనిచేసే విధానం, అవసరమైన భాగాలు, సెన్సర్లు, మోటార్లు, కంట్రోలర్లు వంటి మూలకాలను అర్థం చేసుకోవడం తదితర అంశాలు వివరించారు. ప్రోగ్రామింగ్ ద్వారా రోబోట్‌ను నియంత్రించే విధానం విద్యార్థులకు నేర్పించారు .రోబోలు ఎలా కదలాలి, ఎలా స్పందించాలి, ఎలా పనులు చేయాలి అనే అంశాలకు కోడ్ రాసే విధానం గురించి అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ పుస్తకాల్లో చదువుకునే అంశాలకు వ్యవహార అన్వయం ఎలా చెయ్యాలో ఈ కార్యశాల ద్వారా నేర్పిస్తామన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలన అధికారి డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎల్. రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వర రావు, విభాగాధిపతి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన ఎంఎస్ఈడీసీఎల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక గొప్ప విజయంగా, మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎంఎస్ఈడీసీఎల్) కేవలం ఒక నెలలోనే 45,911 సౌర పంపింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. ఈ అసాధారణ సాధన ఎంఎస్ఈడీసీఎల్ దూరదృష్టి నాయకత్వానికి, శక్తివంతమైన కార్యనిర్వహణ సామర్థ్యానికి, భారత రైతు సముదాయాన్ని శక్తివంతం చేయాలనే వారి అచంచల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి ఇన్‌స్టాలేషన్‌ను అత్యుత్తమ ఖచ్చితత్వం, క్రమశిక్షణతో కూడిన అమలు, సమన్వయంతో కూడిన జట్టు పనితో పూర్తిచేయడం జరిగిందని, ఇవన్నీ సిఆర్ఐ సంస్థ ప్రత్యేకతలను ప్రతిబింబిస్తాయని సీఆర్ఐ గ్రూప్ చైర్మన్ జి. సౌందరరాజన్ పేర్కొన్నారు.

జైపూర్ లోకి ప్రవేశించిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్

విశాలాంధ్ర- గుంటూరు: బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జైపూర్ లో వేగం పుంజుకుని.. మోటార్ క్రీడ, ఫ్యాషన్ల ఉన్నతమైన స్థాయి కూడలిగా మారింది. పరిమితిని అధిగమించి, జైపూర్ ఎడిషన్ మోటార్ క్రీడలచే ప్రేరేపించబడిన డిజైన్, అందమైన పెర్ఫార్మెన్స్ వేర్, ఉత్సాహవంతమైన ఫ్యాషన్ ప్రదర్శనను అన్వేషించింది. ఇవి 'ఫ్యాషన్ తదుపరి ధోరణి'గా గుర్తించబడ్డాయి. వేగం, ఖచ్చితత్వంతో ముందుకు దూసుకుపోయాయి. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, స్టైల్, పవర్ల అత్యంత వేగవంతమైన సర్క్యూట్ లోకి షోకేస్ రన్ వేని పునః ఊహించింది. ప్రముఖ డిజైనర్లు నమ్రత జోషిపుర, అభిషేక్ పాట్నిలు అత్యంత ఉత్సాహవంతమైన మోటార్ కోర్ సౌందర్యాన్ని పునః వ్యాఖ్యానించారు, రేసింగ్ సంస్కృతిని స్టేట్మెంట్ ను చేసే ఫ్యాషన్ గా మార్చారు. బాలీవుడ్ స్టార్ హర్నాజ్ సంధు రన్ వేని ఫినాలే షోస్టాపర్ గా ఆధిపత్యం వహించారు. ర్యాప్ సెన్సేషన్ రఫ్తార్ షో సంచలనమైన ఉత్సాహంతో జత కలిసిన ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్ తో ఆ నైట్ ను పూర్తి చేసారు. వేదికను లీనమయ్యే మోటార్ స్పోర్ట్ రంగంగా మార్చిన త్రీ-ల్యాప్ రన్ వే అనుభవంతో షో ప్రారంభమైంది.

సమాజ సేవకు రేడియో రంజన్ కృషి : డాక్టర్ స్వర్ణలతాదేవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమాజం హితం కోసం, సమాజ అభివృద్ధి కోసం రేడియో రంజన్ 90.4ఎఫ్ఎం పనిచేస్తుందని ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని ఆశయంతో పాటు యువత నైపుణ్యంతో భారత సమాజానికి సేవ చేయడానికి రేడియో రంజన్ కృషి చేస్తుందని వెడ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం స్వర్ణలత దేవి అన్నారు. రేడియో రంజన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక సంతోష్ నగర్ ఆర్మాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డ్స్ ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రేడియో రంజన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాథ్ రేడియో రంజన్ ద్వారా పేద వర్గాల విద్యాభివృద్ధి కోసం, ప్రభుత్వం అందిస్తున్న విద్యా అవకాశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు పరుస్తూ చైతన్యవంతం చేస్తుందని, ప్రభుత్వ పథకాలను సామాన్య ప్రజలకు అందేవిధంగా చైతన్య పరుస్తుందని తెలిపారు. రేడియో రంజన్ డైరెక్టర్ ఎం సత్యవాణి మాట్లాడుతూ కథలు ధైర్య సాహసాలు ప్రభుత్వ రంగం నుండి అందిస్తున్నది రేడియో రంజన్ అని, కార్మికులకు కర్షకులకు విద్యార్థులకు ఉద్యోగులకు మహిళలకు చిన్న పిల్లలకు సంబంధించిన ప్రోగ్రామ్స్ ప్రసారం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవలు అందించిన వారైన డాక్టర్ ఏ ప్రియాంక కు వైద్య రంగంలో, డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగంలో శివ రామ ప్రసాద్ కు, తదితరులకు అవార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్ప్స్ డిప్యూటీ డైరెక్టర్ అమర్ నాథ్ , డిప్యూటీ డైరెక్టర్ ఆర్ అనిత, రేడియో రంజన్ స్టాఫ్ సంధ్య, వాణి, సుకన్య, సాయిగిరీష్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలు భగ్నం

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని నిడుముక్కల గ్రామంలో ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు రాజధాని రైతుల కోసం చేస్తున్న దీక్షలను గురువారం వేకువజామున తాడికొండ సీఐ కె.వాసు ఆధ్వర్యంలో భగ్నం చేశారు. రాజధాని రైతుల కోసం కోటేశ్వరరావు 165 రోజులుగా దీక్షలు చేస్తున్నారు. కోటేశ్వరరావు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అతని వద్ద కన్నెగంటి రవీంద్ర అనే వ్యక్తి ఓ ఫ్లాట్‌ను కొనుగోలు చేశాడు. అయితే కోటేశ్వరరావు తనను మోసం చేసి ఫ్లాట్ అమ్మాడని గతంలో పలు పోలీస్ స్టేషన్‌లో రవీంద్ర ఫిర్యాదు చేశాడు. రైతుల కోసం దీక్షలు చేస్తున్న కోటేశ్వరరావు ఇంటికి ఎదురుగా పోటీగా రెండు రోజులుగా రవీంద్ర తన అనుచరులు దీక్షలు చేస్తున్నారు. శాంతిభద్రతల సమస్య రావడంతో స్థానిక సీఐ కె.వాసు తన సిబ్బందితో ఇరువురి దీక్ష శిబిరాలను తొలగించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడారు. తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నానని రవీంద్ర అనే వ్యక్తి తన వద్ద ఫ్లాట్ కొన్నాడని కొంతమేర నగదు చెల్లించానని కోర్టులో కేసు నడుస్తుందని, ఒక సామాజిక వర్గానికి చెందిన కొందరు గ్రామ నాయకులు, మరికొందరు అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులు తమ దీక్షకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దీక్షలు భగ్నం చేయించారని, ఇది ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుల కుట్రలో భాగమేనన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం అనేది ఒక సామాజిక వర్గానికి చెందిన వారే చేయాలా వేరే కులానికి చెందిన వారు చేయకూడదా అని ప్రశ్నించారు. తాను హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే అదే సామాజిక వర్గం నిత్యం ఆటంకాలు కల్పించిందన్నారు. తన ఇంటి ఎదురుగా దీక్షలు మొదలుపెట్టారని ఆరోపిం చారు. ఫలితంగానే పోలీసులు దీక్షలను భగ్నం చేశారని తెలియజేశారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా వలన రైతులకు లాభం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని దేవరాయబోట్లపాలెం గ్రామంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన వరి పంటకోత ప్రయోగం రైతు గళ్ళ సుమతీ సర్వే నెంబర్ 59/ఏ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్ విజన్ అధికారి సంయుక్త వ్యవసాయ సంచాలకులు, గుంటూరు ఎం.పద్మావతి హాజరు అవటం జరిగింది. ఈ పంట కోత ప్రయోగంలో 5 × 5 మీటర్ విస్తరణంలో నిర్వహించటం జరిగింది. అనుకోని విపతులు వచ్చినప్పుడు ప్రదాన మంత్రి ఫాసల్ భీమా యోజన పంటకోత ప్రయోగం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, స్టాటిస్టికల్ ఆఫీసర్ వేణుగోపాల్, వ్యవసాయ విస్తీరణ అధికారి వెంకట శివరావు, గ్రామ సహాయ వ్యవసాయ సహాయకురాలు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యాదాత గుత్తికొండ పద్మ వర్ధంతి

విశాలాంధ్ర- పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూదాత, విద్యాదాత గుత్తికొండ పద్మ వర్థంతిని గురువారం ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గుత్తికొండ పద్మ ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలని,గ్రామీణ ప్రాంతంలో విద్యాభివృద్ధి చేయాలని సంకల్పంతో పాఠశాలలో అదనపు గదులను నిర్మించడమే కాక, పాఠశాలలో అనేక వసతులను కల్పించారని గుర్తు చేశారు,అనేక ప్రభుత్వ సంస్థలకు భూదానం చేసి,భవనాలను నిర్మించి, గ్రామీణ ప్రాంతంలో అనేక సామాజిక ఉపయోగకరమైన కార్యక్రమాలను చేపట్టిన మహోన్నతమైన వ్యక్తి పద్మ వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వారి కుమారుడు ఎన్నారై గురువారెడ్డి విద్యార్థులకు శుభదిన్ భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్, హనుమంతరావు, ఉపాధ్యాయులుభాస్కర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సుబ్బారావు విద్యార్థులు పాల్గొన్నారు.

పేద వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో శ్రీసత్యసాయి మందిరంలో గురువారం జాతీయ నారాయణ సేవా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మందిరంలో ఉదయం ఓంకారమ్,సుప్రభాతం, మందిరం చుట్టూ స్వామివారి నామ సంకీర్తన,మధ్యాహ్నం భజన,నారాయణ సేవ కార్యక్రమాలు చేపట్టారు.కపలవాయి గోపి,కటకం రంగయ్య, వెంపటి వెంకట్రావమ్మ పేద వృద్ధులకు అన్నదానం చేశారు. యెల్లెబోయిన గోపాల్,కపలవాయి కాశీ అప్పారావు, గౌరిగ శ్రీను, గాలిరెడ్డి, శ్రీరాం మల్లిఖార్జునరావు,శ్రీరాం రామారావు,వెల్లింగ్ కోటేశ్వరరావు, మేకపోతుల మల్లిఖార్జున రావులు పాల్గొని స్వామి వారి కరుణ కటాక్షం పొందారు. నారాయణ సేవ ఈకార్యక్రమం చేపట్టిన వారిలోనారాయణ సేవ పథక నిర్వహకులు పలుచూరి వెంకట సుబ్బారావు,కపలవాయి గోవర్ధనరావు,చీదెళ్ళ రత్తయ్య,నాగమ్మ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శివకుమార్‌ను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర, తెనాలి : మాజీ ఎమ్మెల్యే శివకుమార్ ఇంటి వద్ద గురువారం పోలీసులు హల్ చల్ చేశారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిని ఇంట్లో ఉన్నట్లు సమాచారం ఉందని, ఇంటిని సోదా చేయాలంటూ డ్రైవర్, వాచ్‌మెన్ వద్ద పోలీసులు హడావిడి చేశారు. విషయం తెలుసుకున్న శివకుమార్ బయటకు వచ్చి ఇదేం పద్ధతని పోలీసులను ప్రశ్నించారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ఇక్కడ ఉన్నట్లు సెల్ టవర్ ద్వారా సమాచారం ఉందని, ఇంటిని సోదా చేయాలని తెలిపారు. బయటకు వెళుతున్న శివకుమార్‌ను టు టౌన్ సిఐ రాములు అనుమతి లేదని అడ్డుకున్నారు. తనను ఎందుకు అపుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిఐ రాములు హౌస్ అరెస్ట్ నోటీసులు ఇవ్వబోగా శివకుమార్ తిరస్కరించారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. పెద్దసంఖ్యలో వైఎస్సార్ సిపి శ్రేణులు శివకుమార్‌కు అండగా నిలిచారు. శివకుమార్ గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయానికి వెళ్ళిపోయారు. చేసేదిలేక పోలీసులు అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఎంపిపి ధర్మరాజుల చెన్నయ్య, కౌన్సిలర్లు, వైఎస్సార్ సిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత విశ్వాసాల్లో జోక్యం తగదు

విశాలాంధ్ర- దుగ్గిరాల : రాజ్యాంగం ఇచ్చిన ప్రాధమిక హక్కును కాలరాసే విధంగా మత విశ్వాసాల్లో జోక్యం చేసుకోవడం తగదని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ సుభాని అన్నారు. గురువారం మండలకేంద్రం దుగ్గిరాల ముర్తుజానగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కళాశాలలో మంగళవారం పరీక్షల సమయంలో ఓ ముస్లిం విద్యార్థినిని హిజాబ్ తొలగించాలని ఓ అధికారి బలవంతం చేయడం అమానుషమని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. పరీక్షకు హాజరయ్యే ముందే బాధిత ముస్లిం విద్యార్థినిని భద్రతా సిబ్బంది పూర్తిస్థాయిలో తనిఖీ చేశారని, హాల్ టికెట్ గుర్తింపు ధృవీకరణను కూడా పూర్తి చేసుకున్నప్పటికి పరీక్షా హాలులో మత విశ్వాసాల్లో జోక్యం చేసుకుంటూ హిజాబ్ తొలగించాలని ఒత్తిడి చేయడం వ్యక్తిగత గౌరవానికి, మత పరమైన హక్కులకు భంగం కలిగించడమేనన్నారు. పరీక్షానియమావళిలో హిజాబ్ ధరిం చడం నిషేధం కాదని, దేశంలో ప్రజలందరూ వివిధ సంస్కృతులు ధర్మాలను అనుసరిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు అనుభావిస్తున్నార న్నారు. మరీ ముఖ్యంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 21, 25 ప్రకారం విద్యాసంస్థల్లో విద్యార్థినులు హిజాబ్ ధరించే హక్కు కలిగి ఉన్నారని, ఆ విషయంలో ఎటువంటి నిర్బంధం కలగజేయకూడదని చెబుతుందన్నారు. పద్మావతి కళాశాలలో జరిగిన ఈ సంఘటనపై తక్షణం విచారణ జరపాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత, మతపరమైన గౌరవాన్ని కాపాడే విధంగా సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. మతపరమైన ఆచారాలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. ఈ సమావేశంలో మైనార్టీ నేతలు షేక్ హుస్సేన్ సాహెబ్, మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం

విశాలాంధ్ర-మంగళగిరి : భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామానికి చెందిన పెట్ల దీక్షితులు(75) మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో అదృశ్యమయ్యారు. అనారోగ్య సమస్యలతో చినకాకాని ఎన్నారై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆసుపత్రి పరిధిలోనే కనిపించకుండా పోయారని కుటుంబ సభ్యులు మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి పరిసరాల్లో గాలింపులు చేపట్టినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదని పోలీసులు పేర్కొన్నారు. వృద్ధుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే గ్రామీణ ఎస్ఐ-8688831363, గ్రామీణ సీఐ-8688831360లకు సమాచారం అందించాలని మంగళగిరి గ్రామీణ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

15న అద్దంకమ్మ తల్లి వార్షికోత్సవం

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీమాతా అద్దంకమ్మ తల్లి దేవస్థాన మూడవ వార్షికోత్సవం ఈ నెల 15న జరుగుతోందని నిర్వాహకులు రామినేని రామారావు గురువారం తెలిపారు. ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు విశేషమైన హోమ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. 15న అన్నదాన కార్యక్రమం, అమ్మవారు ఊరేగింపు మహో త్సవం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

లారీ-ఆటో ఢీ... మహిళ మృతి

విశాలాంధ్ర-తాడికొండ : మండల పరిధిలోని లాం గ్రామ జగనన్న కాలనీ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి చెందిన సంఘటన. సేకరించిన వివరాలు ప్రకారం గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామానికి చెందిన ఇక్కుర్తి ఉమాదేవి(55) అనే వివాహిత, మరో నలుగురు యువకులు లాం గ్రామ జొన్నలగడ్డ అడ్డరోడ్డు వద్ద ఆటో ఎక్కారు. కొద్ది దూరం వెళ్ళగానే జొన్నలగడ్డ వైపు నుంచి వేగంగా వస్తున్న లారీ ఆటోను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఉమాదేవి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రోక్లైన్ సహాయంతో మహిళను ఆటో నుంచి బయటకు తీశారు. తీవ్ర గాయాలైన నలుగురు యువకులను వైద్య సహాయం కోసం గుంటూరు తరలించారు. ఘటనా స్థలంలో మృతురాలు బంధువుల రోదనలు మిన్నంటాయి. స్థానిక సీఐ కె.వాసు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు.

నేటి నుంచి 13వ రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని పాలపర్రు శ్రీనారసింహ ఉన్నతపాఠశాల వజ్రోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకొని నేటి నుంచి రెండు రోజులపాటు 13వ రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు గన్నమనేని రాంబాబు, చెన్నుపాటి శివ నాగేశ్వరరావులు గురువారం తెలిపారు. ఈ పోటీలలో 30 సంవత్సరాల నుంచి 90 సంవత్సరాల లోపు మహిళ, పురుష క్రీడాకారులు పాల్గొనవచ్చునని వారు తెలిపారు.

వివిధ కోర్సులకు నిరుద్యోగ యువత ఎంపిక

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డీఆర్‌డీఏ, సీడాప్, స్కిల్ డెవలప్‌మెంట్ గుంటూరు వారిచే మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు గురువారం మొబలైజేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో 60 మంది యువతీ, యువకులు వివిధ కోర్సులకు పేర్లు నమోదు చేసుకున్నట్లు జేఆర్పీ వీరాస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీదేవి, మండల టీడీపీ అధ్యక్షుడు కోడూరు రఘురామారావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు రావిశివరామకృష్ణయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

30న జరిగే వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 30వ తేదీన మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలపై గురువారం దేవస్థానం దిగువ సన్నిధిలో ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంగళగిరి తహశీల్దార్ దినేష్ రాఘువేంద్ర అధ్యక్షత వహించారు. ఈవో సునీల్ కుమార్ మాట్లాడుతూ యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉత్తర ద్వారా శంకు తీర్థం యాత్రికులకు శంఖం సే ఇవ్వబడుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, పట్టణ ఎస్ఐ పి.రవీంద్ర నాయక్, డాక్టర్ అనూష, ఎలక్ట్రికల్ ఏఈ చిట్టిబాబు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకి నగర ప్రజలు సహకరించాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డ్ సచివాలయాల వారీగా జరుగుతున్నసమగ్ర సర్వేకి నగర ప్రజలు తగిన సమాచారం అందించి సహకరించాలని, నోడల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే వేగావంతానికి పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం స్థానిక శ్యామల నగర్ లో వార్డ్ సచివాలయ కార్యదర్శులు చేస్తున్న సర్వేలో పాల్గొని, ఆన్ లైన్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర పరిధిలో చేపట్టిన బయో మెట్రిక్ ఆథరైజేషన్ సర్వే ఖచ్చితమైన వివరాలతో అప్ లోడ్ చేయాలన్నారు. ప్రతి కార్యదర్శి తమకు కేటాయించిన క్లస్టర్ లో ప్రజలకు సర్వే అంశంపై వివరించి, నిర్దేశిత ఫార్మేట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పర్యటనలో నోడల్ అధికారి కళ్యాణరావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్ పై శిక్షణ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం గ్రామ సమాఖ్య అధ్యక్షులకు,విఓఎలకు విజన్ బిల్డింగ్ పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్నాడు జిల్లా డిఆర్ డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజా ప్రతాప్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను రాబోయే ఐదు సంవత్సరాల్లో బలోపేతం చేయాలని అన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సౌకర్యాలు పై అవగాహన కలిగియుండాలని అన్నారు.అందరికీ విద్య,ఉపాధి కల్పన, నిరుద్యోగ సమస్యను రూపుమాపడం, పౌష్టికాహారం వంటి వాటిపై ప్రజలను చైతన్య పరచాలని అన్నారు.శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, ప్రకృతి వ్యవసాయం చేయడం, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం పై రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు.ప్రతి కుటుంబంలో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడం, ప్రతి మహిళ కోటేశ్వరాలు కావడం ధ్యేయంగా పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.అనంతరం వారికి వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపిఎం సోమశేఖర్,సిసిలు మల్లేశ్వరరావు,రాజు, ఆదిలక్ష్మీ, పార్వతి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు,విఓఎలు పాల్గొన్నారు.

పశువుల కోసం ఆరు ఎకరాల్లో ఆశ్రయ కేంద్రం

విశాలాంధ్ర-కారంపూడి: గ్రామపంచాయతీ పరిధిలో పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం పెద్దస్థాయిలో ముందడుగు వేసింది. ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేయనున్న పశువుల ఆశ్రయ కేంద్రం (కాటిల్ షెడ్లు-కాటిల్ హాస్టల్) కోసం ప్రభుత్వం ఆరు ఎకరాల భూమిని పరిశీలించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో అధికారులు శుక్రవారం కారంపూడి గ్రామంలో భూసర్వే నిర్వహించారు. సర్వే నెంబరు 605/1లో నాగులేరు వాగు ఒడ్డున ఉన్న భూభాగాన్ని మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ పశువుల సంరక్షణకు అనువైన ప్రదేశంగా గుర్తించిన ఈ స్థలాన్ని పశు ఆశ్రయ కేంద్రం నిర్మాణానికి కేటాయించనున్నట్లు తెలిపారు. గ్రామ పశుసంవర్ధకానికి, రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల సర్వేయర్ సులేమాన్ ఖాన్, వీఆర్వో దాస్, ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగేశ్వరరావు, వెటర్నరీ సిబ్బంది బ్రహ్మం, ఫీల్డ్ అసిస్టెంట్ బాలరాజు పాల్గొన్నారు.

మాచవరం ఎంపీపీ టీడీపీ కైవసం

విశాలాంధ్ర- మాచవరం: మాచవరం మండల పరిషత్ అధ్యక్షురాలుగా పిలుట్ల ఎంపీటీసీ కొక్కెర అంజమ్మ (టిడిపి) ఎన్నికల్లో ఎంపీపీ పదవిని కైవసం చేసుకుంది. ఎన్నికల అధికారి శ్రీకృష్ణదేవరాయలు ఆధ్వర్యంలో జరిగిన ఎంపీపీ ఎన్నికలు 11మంది ఎంపీటీసీ సభ్యులు హాజరు కాగా అంజమ్మకు ఆరుగురు ఎంపీటీసీలు మద్దతు తెలిపారు. వైసీపీ అభ్యర్థి ముంగి మంగమ్మకు నలుగురు మద్దతు తెలిపారు. ఒకరు ఎవరికీ మద్దతు తెలపలేదు. రెండు ఓట్ల తేడాతో అంజమ్మ ఎంపీపీ పదవులు కైవసం చేసుకుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎన్నిక జరిగింది.

అందరికీ సమాన హక్కులుంటాయి

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని ఆశ్రమం రోడ్‌లో గల అఖిల భారతీయ బ్రాహ్మణ వృద్ధాశ్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉండేల చంద్ర ఓబులారెడ్డి ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు అరటి పండ్లు, ఆపిల్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకుంటారని అన్నారు. ప్రపంచంలో అందరికీ జాతి, చర్మ స్థాయి, మతం, భాష, లింగం ఏ విచక్షణ లేకుండా సమాన హక్కులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కమిటీ మంగళగిరి మండల అధ్యక్షులు పులివర్తి రాంబాబు, కొల్లి వెంకట చంద్ర శేఖర్ రెడ్డి, గోపి, సుభాని పాల్గొన్నారు.